స్కాన్ చేయండి

www.vaarthavedhikasurya.com

PRGI NO:- TGTEL/25/A0305

# వార్త వేదిక సూర్య

తెలుగు దినపత్రిక

VAARTHA VEDHIKA SURYA - TELUGU DAILY

| యాదాద్రి భువనగిరి | సంపుటి: 2 | సంచిక: 62 | మంగళవారం, 21 జులై, 2026 | ఎడిటర్: పోలోజు శ్రీనివాసచారి | పేజీలు: 8 | వెల: 5-00 |
|---|---|---|---|---|---|---|
| YADADRI BHUVANAGIRI | VOLUME : 2 | ISSUE : 62 | TUESDAY, JULY 21, 2026 | EDITOR : POLOJU SRINIVASA CHARY | PAGES : 8 | RS : 5-00 |


## ఆయిల్ పామ్ సాగుతో రైతుకు స్థిర ఆదాయం

- కూలీల మధ్యకు వెళ్లి సంక్షేమంపై ఆరా తీసిన డిప్యూటీ సీఎం భట్టి

2



# చలో సంసద్ ఉద్రిక్తం

## సిజెపి కార్యకర్తల రాకతో అట్టుడికిన పార్లమెంట్ ఆవరణ

## పోలీసుల లాఠీఛార్జి, బాష్పవాయు ప్రయోగం

- పలువురు సిజెపి కార్యకర్తలు, పోలీసులకు గాయాలు
- వందలాది మంది సిజెపి కార్యకర్తల అరెస్ట్
- కేంద్రం ఎదుట మూడు ప్రధాన డిమాండ్లు
- ధర్మేంద్ర ప్రధాన్ రాజీనామా, సోనమ్ వాంగ్‌చుక్ విడుదల, నీట్ అభ్యర్థుల కుటుంబాలకు రూ.కోటి పరిహారం
- నడ్డాతో కాక్రోచ్ జనతా ప్రతినిధుల భేటీ
- పరీక్షల నిర్వహణా లోపాలపై ప్రశ్నలు
- ధర్మేంద్ర ప్రధాన్ రాజీనామాకు పట్టు
- పలు డిమాండ్లతో కూడిన వినతిపత్రం అందచేత
- అమిత్ షాతో ధర్మేంద్ర ప్రధాన్ భేటీ
- దీక్షవిరమించినట్లు దీప్కే ప్రకటన

**న్యూఢిల్లీ, జులై20 (వార్త వేదిక సూర్య):** దేశ రాజధాని లోని జంతర్ మంతర్ వద్ద ఉద్రిక్త వాతావరణం నెలకొంది. నీట్'యజీ పరీక్షల అక్రమాలు, కేంద్ర విద్యాశాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ రాజీనామా డిమాండ్‌తో కాక్రోచ్ జనతా పార్టీ ఆధ్వ ర్యంలో జంతర్ మంతర్ వద్ద చేపట్టిన 'చలో పార్లమెంట' కార్యక్రమం తీవ్ర ఉద్రిక్తతకు దారితీసింది. సీజేపీ మద్దతు దారులు బారికేడ్లను తోసుకొని పార్ల మెంట్‌లోకి దూసుకెళ్లేందుకు ప్రయ త్నించారు. వారిని అడ్డుకునేందుకు పోలీసులు టియర్ గ్యాస్ ప్రయోగించి ఆందోళనకారులను చెదరగొట్టారు. సోమవారం పార్లమెంట్ మార్చ్ సంద ర్భంగా కాక్రోచ్ జనతా పార్టీ (సీజేపీ) కార్యకర్తలు, మద్దతుదారులు జంతర్ మంతర్ వద్దకు భారీగా చేరుకున్నారు. దేశవ్యాప్తంగా వివిధ రాష్టాల నుంచి వేలాది మంది విద్యార్థులు కూడా హాజ రయ్యారు. దీంతో ఆ ప్రాంతంలో భద్ర తా దళాలు పెద్దఎత్తున మోహరించా యి. దీంతో ఢిల్లీలోని పార్లమెంట్ వద్ద హైటెన్షన్ వాతావరణం నెలకొంది. రైసినా రోడ్డు మార్గంలో ఈ ఘటన జరిగింది. పార్లమెంట్‌కు సుమారు 200 విటర్ల దూరంలో ఆందోళనకారు ల్ని పోలీసులు అడ్డుకున్నారు. జంతర్ మంతర్ నుంచి సీజేపీ.. పార్లమెంట్ మార్చ్ చేపట్టిన విషయం తెలిసిందే.

మిగతా 2లో..

# పార్లమెంట్ సమావేశాలు సజావుగా సాగాలి

- దేశం అనేక విజయాలను నమోదు చేస్తోంది
- విక్రమ్ విజయవంతం.. యువకుల నైపుణ్యం
- పార్లమెంట్ ముందు మీడియాతో ప్రధాని మోడీ



**న్యూఢిల్లీ, జులై20:** పార్లమెంట్ సమావేశాలు సజావుగా సాగేలా చూడాలని ప్రధానమంత్రి నరేంద్రమోదీ వ్యాఖ్యానించారు. ఈ సమావేశాలు నిర్మాణాత్మకంగా జరుగుతాయని ఆశిస్తున్నానని పేర్కొన్నారు. పార్లమెంట్ సమావేశాల సందర్భంగా మోడీ విడియాతో మాట్లాడారు. గత నెల రోజులుగా దేశంలో అనేక పరిణామాలు జరిగాయని వెల్లడించారు. అంతరిక్ష ప్రస్థానంలో నవశకం ప్రారంభమైందని తెలిపారు. స్టార్టప్ కంపెనీ తయారు చేసిన విక్రమ్'1 రాకెట్ విజయవంతంగా నింగిలోకి దూసుకెళ్లిందని వివరించారు. సోమవారం పార్లమెంట్ దగ్గర విడియాతో ప్రధాని మాట్లాడారు. భారత అంతరిక్ష ప్రస్థానంలో కీలక ఘట్టం ఆవిష్కృతమైందని ఉద్ఘాటించారు. భారతదేశ యువత అంతరిక్షంలోకి దూసుకుపోయిందని ప్రధాని మోదీ వ్యాఖ్యానించారు. విక్రమ్'1 విజయం వెనుక యువత పాత్ర కీలకమని తెలిపారు. స్కైరూట్ విజయవంతం అవడం దేశానికి గర్వకారణమని పేర్కొన్నారు. అదే సమయంలో అంతరిక్ష రంగ స్టార్టప్ స్కైరూట్ 'విక్రమ్'1' ప్రయోగం విజయవంతం అవడంపై ప్రధాని హర్షం వ్యక్తం చేశారు. 28 ఏళ్ల సగటు వయసున్న ఆవిష్కర్తలదే ఈ ఘనత అని కొనియాడారు. 'ఏడాది కాలంలో ఎన్నో గొప్ప విషయాలు జరిగాయి. అంతరిక్షంతో సహా వేదిక ఏదైనా.. మనం సాధించిన విజయాలు దేశానికి గర్వకారణం. గత సంవత్సరం వర్షాకాల సమావేశాలకు ముందు ఒక భారతీయ పౌరుడు శుభాంశు శుక్లా అంతర్జాతీయ అంతరిక్ష కేంద్రానికి చేరుకున్నారు. ఇప్పుడు ఒక భారతీయ స్టార్టప్ స్కైరూట్ అద్భుతమైన ఘనత సాధించిందని మోదీ వ్యాఖ్యానించారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ ఎంపీ రాహుల్ గాంధీకి పరోక్షంగా చురకలంటించారు. భారత యువత అంతరిక్షంలో ఒక కొత్త ప్రయాణాన్ని ప్రారంభించారు. ప్రపంచంలోని కొన్ని దేశాల్లో మాత్రమే ఇలాంటి

మిగతా 2లో..



## నేడు,రేపు కొడంగల్‌లో సిఎం పర్యటన

**హైదరాబాద్, (వార్త వేదిక సూర్య):** నేటి నుంచి రెండు రోజులపాటు కొడంగల్ నియోజకవర్గంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పర్యటించనున్నారు. ఎడ్యుకేషన్ హబ్ పనుల పరిశీలించి, నియోజకవర్గ అభివృద్ధి పనులపై సమీక్షించనున్నట్లు ఒక ప్రకటనలో తెలిపారు. మంగళవారం సాయంత్రం 4 గంటలకు దుద్యాల్ మండలం, హకీంపేట గ్రామంలోని ఎడ్యుకేషన్ హబ్‌ను పరిశీలించనున్నారు. సాయంత్రం 5 గంటలకు కొడంగల్ నియోజకవర్గంలోని అన్ని అభివృద్ధి పనులపై అధికారులతో

మిగతా 2లో..

# బాన్సువాడలో మళ్లీ గులాబీ జెండా ఎగరాలి

- పోచారం శ్రీనివాస్ రెడ్డికి గట్టిగా బుద్ధి చెప్పాలి
- ఏ పార్టీలో ఉన్నాడో కూడా తెలియని స్థితిలో పోచారం
- పార్టీలో చేరిన నేతలకు కెటిఆర్ ఆహ్వానం

**హైదరాబాద్, (వార్త వేదిక సూర్య):** బాన్సువాడలో కుడితిలో పడిన ఎలుకలా పోచారం పరిస్థితి తయారైంది. ఇకపై ఏ ఎన్ని కలు వచ్చినా ఆయన ఓడిపోవడం ఖాయం అని పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ వ్యా ఖ్యానించారు. ఎలక్షన్స్ ఎప్పుడు వచ్చినా బా న్సువాడలో పోచారం శ్రీనివాస్ రెడ్డిని ఓడగొట్టడమే లక్ష్యంగా పని చేయాలని కార్యకర్తలకు కేటీఆర్ పిలుపునిచ్చారు. కేటీఆర్ సమక్షంలో బాన్సువాడ నియోజకవర్గానికి చెందిన మో రీల్ శ్రీనివాస్ రావు, పలువురు నాయకులు తెలంగాణ భవన్‌లో బీఆరఎస్ పార్టీలో చేరా రు. వారికి గులాబీ కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు.

మిగతా 2లో..



## మేడిగడ్డ మరమ్మతులకు

# రంగం సిద్ధం

- చివరి దశకు చేరుకున్న పరీక్షలు
- నిపుణుల నివేదికల ఆధారంగా పునరుద్ధరణ పనులు
- భద్రతా అనుమతుల తర్వాతే బ్యారేజీల నిర్వహణ
- శాస్త్రీయ విధానంతో కాళేశ్వరం బ్యారేజీల పునరుజ్జీవనం
- నీటిపారుదల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి వెల్లడి



**హైదరాబాద్, (వార్త వేదిక సూర్య):** కాళేశ్వరం ప్రాజెక్టులోని మేడిగడ్డ, అన్నారం, సుందిళ్ల బ్యారేజీల పునరుద్ధరణ దిశగా తెలంగాణ ప్రభుత్వం కీలక ముందడుగు వేసింది. బ్యారేజీలపై నిర్వహిస్తున్న సమగ్ర శాస్త్రీయ పరీక్షలు చివరి దశకు చేరుకున్నాయని, వాటి ఆధారంగా మరమ్మతులు, పునరుద్ధరణకు అవసరమైన డిజైన్ల రూపకల్పన జరుగుతోందని రాష్ట్ర నీటిపారుదల, పౌర సరఫరాల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి తెలిపారు. నల్గొండ, సూర్యాపేట, యాదాద్రి భువనగిరి జిల్లాలకు చెందిన ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, ఉన్నతాధికారులతో నిర్వహించిన సమావేశంలో మంత్రి మాట్లాడుతూ, బ్యారేజీల పునరుద్ధరణలో ప్రభుత్వం పూర్తిగా శాస్త్రీయ విధానాన్నే అనుసరిస్తోందని స్పష్టం చేశారు. నిపుణులు భద్రతపై పూర్తి స్థాయిలో ధ్రువీకరించే వరకు ఎట్టి పరిస్థితుల్లోనూ మేడిగడ్డ, అన్నారం, సుందిళ్ల బ్యారేజీలను తిరిగి

మిగతా 2లో..

## ప్రభుత్వ విద్యను ప్రైవేటీకరిస్తే ప్రజలే

# గుణపాఠం చెబుతారు

- పాఠశాలల సంఖ్య తగ్గించే కుట్రను అడ్డుకుంటాం
- టెండర్లపై శ్వేతపత్రం విడుదల చేయాలి: కల్వకుంట్ల కవిత
- జపాన్ ఓపెన్ విజేత పీవీ సింధూకు అభినందనలు
- ధన్యవాదాలు అక్క అంటూ స్పందించిన స్టార్ షట్లర్

**హైదరాబాద్, (వార్తా వేదిక సూర్య):** రాష్ట్రంలో ప్రభుత్వ విద్యను పూర్తిగా ప్రైవేటీకరించే కుట్ర జరుగుతోందని తెలంగాణ రక్షణ సేన (టీఆర్ఎస్) అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత ఆరోపించారు. విద్యా కమిషన్ నివేదిక పేరుతో 27 వేల ప్రభుత్వ పాఠశాలలను నాలుగు వేలకే పరిమితం చేసే ప్రయత్నం జరుగుతోందని విమర్శించారు. ప్రభుత్వ పాఠశాలల జోలికి వస్తే ప్రజలే కాంగ్రెస్ ప్రభుత్వానికి తగిన గుణపాఠం చెబుతారని హెచ్చరించారు. బంజారాహిల్స్‌లో సోమవారం మీడియాతో మాట్లాడిన ఆమె, యంగ్ ఇండియా సమీకృత పాఠశాలలు పేరుతో నిర్మించనున్న 72 పాఠశాలల పనుల్లో భారీ అక్రమాలు జరిగాయని ఆరోపించారు. మొత్తం పనుల్లో సగానికి పైగా రెండు సంస్థలకే అప్పగించారని, అధిక ధరలకు

మిగతా 2లో..





# క్యూర్ పరిధిలో ఎల్ఐజీ స్కీమ్ ప్రారంభం

- క్యూర్ పరిధిలో ఎల్ఐజీ స్కీమ్ ప్రారంభం
- హైదరాబాద్‌లో అల్పాదాయ వర్గాల హౌసింగ్ స్కీమ్ ప్రారంభం
- రేపటి నుంచి దరఖాస్తుల స్వీకరణ
- ఎల్ఐజీ స్కీమ్ ప్రారంభించిన మంత్రులు శ్రీధర్‌బాబు, పొన్నం, అజారుద్దీన్
- పథకం పేరు, విధివిధానాలు, అర్హతలు, దరఖాస్తుల ప్రక్రియపై మంత్రుల ప్రకటన

**హైదరాబాద్, (వార్త వేదిక సూర్య):** రాజధానిలో ఔటర్ రింగ్ రోడ్డు వరకు ఉన్న కోర్ అర్బన్ రీజియన్ ఎకానమీ పరిధిలో ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణ పథకానికి తెలంగాణ ప్రభుత్వం శ్రీకారం చుట్టింది. సచివాలయంలో ఈ పథకాన్ని మంత్రులు పొంగులేటి శ్రీనివాసరెడ్డి, పొన్నం ప్రభాకర్, శ్రీధర్‌బాబు, అజారుద్దీన్ ప్రారంభించారు. పథకం విధివిధానాలు, అర్హతలు, దరఖాస్తుల ప్రక్రియపై ప్రకటన చేశారు. క్యూర్ పరిధిలోని నిరుపేదలకు ఇల్లు నిర్మించి ఇస్తామని మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి స్పష్టం చేశారు. తమ ప్రభుత్వం స్థలం ఉన్నవారికి 4.50 లక్షల ఇళ్లు ఇచ్చామని, ఆగస్టు నాటికి 2 లక్షల పైగా ఇళ్లు పూర్తి కాబోతున్నాయని పొంగులేటి తెలిపారు. పేదలు నివసించే ప్రాంతంలోనే ఇల్లు ఇవ్వాలని నిర్ణయించామని, క్యూర్ పరిధిలో లక్ష ఇళ్ల కార్యక్రమాన్ని లాంఛనంగా ప్రారంభిస్తున్నామని అన్నారు. గజం రూ.2 లక్షల నుంచి రూ.3 లక్షలు ఉన్న ప్రాంతంలో కూడా ఇళ్లు నిర్మించి ఇస్తున్నామని, 525 చదరపు అడుగులు ఉండేలా ఫ్లాట్లు నిర్మించి ఇస్తామని హామీ ఇచ్చారు.

### రేపటి నుంచి దరఖాస్తుల స్వీకరణ

క్యూర్ పరిధిలో ఫ్లాట్ల కోసం రేపటి నుంచి ఆగస్టు 10 వరకు

మిగతా 2లో..

వార్త వేదిక సూర్య VAARTHA VEDHIKA SURYA - TELUGU DAILY సంపుటి:2 | సంచిక: 62 మంగళవారం 21 జులై, 2026

## ఆయిల్ పామ్ సాగుతో రైతుకు స్థిర ఆదాయం

హైదరాబాద్, జూలై 20 (వార్తా వేదిక సూర్య):

రాష్ట్రంలో వ్యవసాయాన్ని లాభసాటిగా మార్చేందుకు ఆయిల్ పామ్ సాగును విస్తృతంగా ప్రోత్సహిస్తున్నామని ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క అన్నారు. ఖమ్మం జిల్లా కొనిజర్ల మండలం అంజనాపురంలో దాదాపు రూ.300 కోట్ల వ్యయంతో ఏర్పాటు చేసిన గోద్రెజ్ ఇంటిగ్రేటెడ్ పామ్ ఆయిల్ పరిశ్రమను వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావుతో కలిసి ప్రారంభించిన ఆయన, అనంతరం రైతులు, వ్యవసాయ కూలీలతో నేరుగా మాట్లాడి ప్రభుత్వ సంక్షేమ పథకాల అమలుపై ఆరా తీశారు. ఈ సందర్భంగా భట్టి విక్రమార్క మాట్లాడుతూ ఖమ్మం జిల్లా వ్యవసాయ ఆధారిత ప్రాంతమని, రైతులకు అధిక దిగుబడి, స్థిరమైన ఆదాయం అందించే పంటగా ఆయిల్ పామ్ నిలుస్తుందని చెప్పారు. ఎల్‌నినో, వర్షాభావ పరిస్థితుల్లోనూ రైతుకు భరోసా ఇచ్చే పంట ఇదేనని పేర్కొన్నారు. పామ్ సాగుకు ప్రభుత్వం ఎకరాకు రూ.4 వేల నుంచి రూ.45 వేల వరకు సబ్సిడీ అందిస్తోందన్నారు. ప్రస్తుతం దేశంలో పామ్ ఆయిల్ అవసరాలకు సరిపడా ఉత్పత్తి లేకపోవడంతో భారీగా దిగుమతులు చేయాల్సి వస్తోందని, దేశ విదేశీ మారక వ్యయాన్ని తగ్గించాలంటే పామ్ సాగును విస్తరించాల్సిన అవసరం ఉందన్నారు. కొణిజర్లలో ప్రారంభించిన ఈ పరిశ్రమ కేవలం మిల్లింగ్ యూనిట్ మాత్రమే కాదని, సీడ్ గార్డెన్, నర్సరీ, పరిశోధన, విత్తనోత్పత్తి, రిఫైనింగ్ వంటి సమగ్ర సౌకర్యాలతో కూడిన కేంద్రంగా అభివృద్ధి చెందుతుందని చెప్పారు. ఇప్పటివరకు మలేషియా, ఇండోనేషియా నుంచి దిగుమతి చేసుకునే ఆయిల్ పామ్ విత్తనాలను భవిష్యత్తులో కొనిజర్ల నుంచే దేశానికి అందించే స్థాయికి తీసుకెళ్లడమే లక్ష్యమని వెల్లడించారు. ఈ పరిశ్రమతో పాటు అనుబంధ పరిశ్రమలు కూడా ఏర్పడి ఖమ్మం జిల్లా ఆగ్రో ఆధారిత పరిశ్రమల కేంద్రంగా ఎదగాలని ఆకాంక్షించారు. రైతు కేవలం పంటల సాగుకే పరిమితం కాకుండా విలువ ఆధారిత ఉత్పత్తుల వైపు అడుగులు వేయాలని, అప్పుడే రైతు నిజంగా ఆర్థికంగా బలపడతాడన్నారు. రైతు భరోసా కింద ప్రభుత్వం రూ.9 వేల కోట్లను రైతుల ఖాతాల్లో జమ చేసిన విషయాన్ని గుర్తుచేశారు. పరిశ్రమ ప్రారంభోత్సవం అనంతరం గండగలపాడు–స్నానాల లక్ష్మీపురం మార్గంలో ప్రయాణిస్తున్న సమయంలో భట్టి విక్రమార్క తన కాన్వాయ్‌ను ఆపి పొలాల్లో పనిచేస్తున్న వ్యవసాయ కూలీల వద్దకు స్వయంగా వెళ్లారు. వారితో ఆత్మీయంగా మాట్లాడి ఉచిత విద్యుత్, సన్నబియ్యం, ఇందిరమ్మ ఇళ్లు వంటి ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందుతున్నాయా అని అడిగి తెలుసుకున్నారు.

## ఎల్‌నినోపై అప్రమత్తం

- ప్రత్యామ్నాయ పంటలే రైతులకు రక్షణ
- వర్షాభావాన్ని ఎదుర్కొనేందుకు ముందస్తు కార్యాచరణ చేపట్టాలి
- మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి
- రైతు నష్టపోవడం ప్రభుత్వానికి ఇష్టం లేదు.. అన్ని విధాలా అండగా ఉంటాం

హైదరాబాద్, జులై 20 (వార్త వేదిక సూర్య):

ఎల్ నినో ప్రభావంతో రాష్ట్రంలో వర్షాభావ పరిస్థితులు ఏర్పడే అవకాశం ఉన్నందున అధికారులు అప్రమత్తంగా వ్యవహరించాలని రాష్ట్ర రోడ్లు, భవనాలు, సినిమాటోగ్రఫీ శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి ఆదేశించారు. వరి సాగుకు బదులుగా తక్కువ నీటితో సాగయ్యే ప్రత్యామ్నాయ పంటలపై రైతులకు విస్తృతంగా అవగాహన కల్పించాలని సూచించారు. నల్గొండ జిల్లా కలెక్టరేట్‌లోని ఉదయాదిత్య భవన్‌లో ఎల్ నినో ప్రభావాన్ని ఎదుర్కొనేందుకు చేపట్టాల్సిన చర్యలు, ప్రత్యామ్నాయ పంటల ప్రోత్సాహం, నీటి లభ్యత, వ్యవసాయ ప్రణాళికలపై ఉమ్మడి నల్గొండ, సూర్యాపేట, యాదాద్రి భువనగిరి జిల్లాల అధికారులతో నిర్వహించిన సమీక్ష సమావేశంలో మంత్రి మాట్లాడారు. సమావేశంలో రాష్ట్ర నీటిపారుదల, పౌరసరఫరాల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి, జిల్లా ఇన్‌చార్జి మంత్రి అడ్లూరి లక్ష్మణ్, ప్రజాప్రతినిధులు, మూడు జిల్లాల కలెక్టర్లు, ఉన్నతాధికారులు పాల్గొన్నారు. రాష్ట్రంలో సాధారణం కంటే తక్కువ వర్షపాతం నమోదవుతోందని, ప్రాజెక్టులు, జలాశయాలు, చెరువులు, బావుల్లో నీటి నిల్వలు ఆశించిన స్థాయిలో లేవని మంత్రి తెలిపారు. ఈ పరిస్థితుల్లో అధిక నీటి అవసరమున్న వరి సాగు చేస్తే రైతులు తీవ్ర నష్టాలను ఎదుర్కొనే అవకాశం ఉందని హెచ్చరించారు. గ్రామస్థాయిలో రైతులతో సమావేశాలు నిర్వహించి, వర్షాభావ పరిస్థితులకు అనువైన ప్రత్యామ్నాయ పంటలు, విత్తనాల లభ్యత, సాగునీటి పరిస్థితులు, మార్కెట్ అవకాశాలపై శాస్త్రీయ అవగాహన కల్పించాలని వ్యవసాయ శాఖ అధికారులను ఆదేశించారు. రైతులు అప్పులు చేసి పంటలు వేసి నష్టపోయే పరిస్థితి రాకూడదనేదే ప్రభుత్వ లక్ష్యమని, రైతు నష్టపోవడం ప్రభుత్వానికీ బాధేనని మంత్రి పేర్కొన్నారు. ఎల్ నినో ప్రభావం నేపథ్యంలో తాగునీటి సమస్యలు తలెత్తకుండా ముందస్తు చర్యలు చేపట్టాలని, అన్ని శాఖలు సమన్వయంతో పనిచేసి పరిస్థితిని సమర్థంగా ఎదుర్కోవాలని సూచించారు. ప్రభుత్వం అన్ని రకాల విపత్తులను ఎదుర్కొనేందుకు సిద్ధంగా ఉందని, రైతులకు అన్ని విధాలుగా అండగా ఉంటుందని ఆయన స్పష్టం చేశారు. 2028 ఆగస్టు నాటికి శ్రీశైలం సొరంగ మార్గం పూర్తి చేసి ఉమ్మడి నల్గొండ జిల్లాలో నాలుగు లక్షల ఎకరాలకు సాగునీరు అందించే లక్ష్యంతో ప్రభుత్వం పనిచేస్తోందని మంత్రి తెలిపారు.

# చలో సంసద్ ఉద్రిక్తం

(మొదటి పేజీ తరువాయి)

ప్రెస్ క్లబ్ ఆఫ్ ఇండియా వద్ద ఆందోళనకారులపై టియర్ గ్యాస్ ప్రయోగించారు. సీజేపీ కార్యకర్తలను చెదరగొట్టే ఉద్దేశంతో టియర్ గ్యాస్‌ను ప్రయోగించారు. సన్‌సద్ మార్గ్ రోడ్డులో వస్తున్న ఆందోళనకారుల్ని కూడా పోలీసులు అడ్డుకున్నారు. సన్‌సద్ మార్గ్ పోలీసు స్టేషన్ వద్ద బారికేడ్లు పెట్టి నిరసనకారుల్ని ముందుకు కదలకుండా చేశారు. అయినా తోసుకుని రావడంతో భద్రతా బలగాలు లాఠీఛార్జ్ చేశాయి. ఆ ఘర్షణలో కొందరు ఆందోళనకారులు గాయపడ్డారు. సైట్ వద్దే వారికి ప్రథమ చికిత్స అందించారు. వికాస్ మార్గ్‌లోని ఐటీవో వద్ద కూడా నిరసనకారులను బ్లాక్ చేశారు. ఐటీవో, సెంట్రల్ ఢిల్లీ రూట్లో ఇది కీలకమైన ప్రదేశం. పార్లమెంట్, జంతర్ మంతర్ ఈ మార్గంలోనే ఉన్నాయి. పార్లమెంట్ స్ట్రీట్ వద్ద వేల సంఖ్యలో సీజేపీ కార్యకర్తలు చేరుకున్నారు. వారిపై లాఠీఛార్జ్ జరిగినట్లు తెలుస్తోంది. బారికేడ్లను తొలగించేందుకు నిరసనకారులు ప్రయత్నించారు. పోలీసులకు, సీజేపీ కార్యకర్తలకు గాయాలయ్యాయి. సుమారు 15 మంది ఆందోళనకారులను అదుపులోకి తీసుకున్నారు. ర్యాలీ ప్రారంభమైన వెంటనే నిరసనకారులను భద్రతా బలగాలు అడ్డుకున్నాయి. ఈ సందర్భంగా భద్రతా సిబ్బంది, సీజేపీ కార్యకర్తల మధ్య తీవ్ర వాగ్వాదం చోటుచేసుకుంది. దీంతో వారిని చెదరగొట్టేందుకు భద్రతా దళాలు లాఠీఛార్జ్ చేశాయి. పలువురిని అరెస్టు చేశారు. మరోవైపు, ఇప్పటికే పార్లమెంట్‌కు వెళ్లే అన్ని మార్గాలను అధికారులు మసివేశారు. జంతర్ మంతర్‌తో పాటు పటేల్ చౌక్, పార్లమెంట్ స్ట్రీట్, రైల్ భవన్ ప్రాంతాలను తమ ఆధీనంలోకి తీసుకున్నారు. ముందస్తు చర్యల్లో భాగంగా ఐదు మెట్రో స్టేషన్లను కూడా మసివేశారు. అలాగే సెంట్రల్ ఢిల్లీలోని కొన్ని ప్రాంతాల్లో మొబైల్ ఇంటర్నెట్‌ను నిలిపివేశారు. పార్లమెంట్ సమావేశాల ప్రారంభం రోజున తలపెట్టిన ఈ మార్చ్‌కు పోలీసులు అనుమతి నిరాకరించారు. ఎక్కడికక్కడ విద్యార్థులను అడ్డుకొనేందుకు పకడ్బందీ ఏర్పాట్లు చేసినప్పటికీ.. భారీ సంఖ్యలో నిరసనకారులు బారికేడ్లను దాటుకొని పార్లమెంట్ వైపు ర్యాలీగా వెళ్లేందుకు ప్రయత్నించారు. దాంతో వారిని చెదరగొట్టేందుకు పోలీసులు లాఠీఛార్జి చేశారు. భాష్పవాయువు గోళాలను ప్రయోగించారు. కొందరిని అదుపులోకి తీసుకున్నారు. దీంతో ఆ ప్రాంతమంతా తీవ్ర ఉద్రిక్త వాతావరణం నెలకొంది.

ఈ క్రమంలో పలువురు పోలీసులకు గాయాలైనట్లు సమాచారం. మరోవైపు, కేంద్ర హోంమంత్రి అమిత్ షాతో విద్యాశాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ భేటీ కావడం ప్రాధాన్యం సంతరించుకుంది. పార్ల మెంట్ భవనం లోపల వీరి భేటీ జరిగినట్లు జాతీయ మీడియాలో వార్తలు వస్తున్నాయి. 'చలో పార్లమెంట' వేళ ఈ నిరసనలకు నాయకత్వం వహిస్తున్న నాయకులతో కేంద్రమంత్రి జేపీ నడ్డా భేటీ అయ్యారు. అలాగే ధర్మేంద్ర ప్రధాన్ కూడా వారితో మాట్లాడుతున్నారు. మరోవైపు, ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న పర్యావరణ ఉద్యమకారుడు సోనమ్ వాంగ్‌చుక్‌ను జేపీ నడ్డా కలవనున్నారని సమాచారం. పరీక్షల నిర్వహణలో అవకతవకలు చోటుచేసుకున్నాయని ఆరోపిస్తూ ఆందోళనలు కొనసాగుతున్న నేపథ్యంలో కేంద్ర ప్రభుత్వం చర్చలకు ముందుకొచ్చిందని కాక్రోచ్ జనతా పార్టీ(సీజేపీ) సోమవారం ప్రకటించింది. తమ డిమాండ్లను వివరించేందుకు ఇద్దరు అధికార ప్రతినిధులు కేంద్ర మంత్రి జేపీ నడ్డాతో భేటీ కానున్నట్లు సీజేపీ వెల్లడించింది. అయితే.. ఈ చర్చల అంశంపై కేంద్ర ప్రభుత్వం నుంచి ఇప్పటివరకు అధికారికంగా ఎలాంటి ప్రకటనా వెలువడలేదు.

### దీక్ష విరమించినట్లు దీప్కే ప్రకటన

కాక్రోచ్ జనతా పార్టీ వ్యవస్థాపకుడు అభిజీత్ దీప్కే తన ఆమరణ దీక్షను విరమించారు. సామాజిక కార్యకర్త సోనమ్ వాంగ్‌చుక్ అభ్యర్థన మేరకు దీప్కే తన దీక్షను విరమించినట్లు తెలుస్తోంది. పార్లమెంట్ మార్చ్ చేస్తున్న వారికి సంఘీభావంగా దీక్షను విరమించాలని వాంగ్‌చుక్ కోరారు. డెహ్రాడూన్‌కు చెందిన నీట్ అభ్యర్థి రాయ్ మృతిచెందిన విషయం తెలిసిందే. ఆమె తండ్రితో కలిసి దీప్కే దీక్షను విరమించారు. ప్రస్తుతం సఫ్దార్‌జంగ్ ఆస్పత్రిలో వాంగ్‌చుక్ చికిత్స పొందుతున్నారు. జంతర్ మంతర్ వద్ద ఆయన దీక్షను పోలీసులు భగ్నం చేసి ఆస్పత్రికి తీసుకెళ్లిన విషయం తెలిసిందే. వాంగ్‌చుక్‌ను తరలించిన తర్వాత అభిజీత్ దీప్కే ఆమరణ దీక్షకు పూనుకున్నారు. మరో వైపు పార్లమెంట్‌లో విద్యార్థుల ఆందోళనపై రచ్చ కొనసాగుతోంది. ఇవాళ ప్రారంభమైన ఉభయసభల్లోనూ విపక్షాలు ఆందోళన చేస్తున్నాయి. నీట్ పేపర్ లీకేజీ అంశంపై చర్చ చేయాలని డిమాండ్ చేశాయి. దీంతో ఇప్పటికే పలుమార్లు లోక్ సభ, రాజ్యసభలు వాయిదా పడ్డాయి. విద్యార్థుల గొంతును ప్రభుత్వం నొక్కేస్తోందని రాజ్యసభలో ఖర్గే ఆరోపించారు. పార్లమెంట్ మార్చ్‌లో పాల్గొనేందుకు తనకు అవకాశం ఇవ్వాలని వాంగ్‌చుక్ కోరారు.

### నడ్డాతో కాక్రోచ్ జనతా ప్రతినిధుల భేటీ

నీట్, ఇతర పరీక్షల నిర్వహణలో చోటుచేసుకున్న అవకతవకలపై కేంద్ర విద్యాశాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ రాజీనామా చేయాలని డిమాండ్ చేస్తున్న కాక్రోచ్ జనతా పార్టీ ప్రతినిధులు కేంద్ర మంత్రి జేపీ నడ్డాను కలిశారు. ఈ మేరకు పలు డిమాండ్లతో కూడిన ఓ లేఖను ఆయనకు అందజేశారు. సీజేపీ అధికార ప్రతినిధులు సౌరవ్ దాస్, ఆశుతోష్ రంకా సుమారు పది నిమిషాల పాటు నడ్డాతో భేటీ అయ్యారు. వారి డిమాండ్లను పరిశీలించి, ప్రభుత్వంలోని సంబంధిత స్థాయిలో చర్చిస్తానని నడ్డా హామీ ఇచ్చారని సౌరవ్ దాస్ తెలిపారు. అయితే.. ఇప్పటివరకు ఎలాంటి స్పష్టమైన హామీలు లభించలేదని, డిమాండ్లు నెరవేరే వరకు శాంతియుత నిరసనలు కొనసాగిస్తామని వెల్లడించారు.

పరీక్షల వ్యవస్థలో అవసరమైన సంస్కరణలు చేపట్టడంలో ధర్మేంద్ర ప్రధాన్ విఫలమయ్యారని సీజేపీ పేర్కొంది. ఇకపోతే ప్రముఖ పర్యావరణ ఉద్యమకారుడు సోనమ్ వాంగ్‌చుక్ చేపట్టిన నిరాహార దీక్షను విరమించారు. సోమవారం కేంద్ర మంత్రి జేపీ నడ్డాతో కాక్రోచ్ జనతా పార్టీ ప్రతినిధులు సమావేశమయ్యారు. అనంతరం సోనమ్.. తన దీక్షను విరమించారు. దీంతో గత 23 రోజులుగా ఆయన చేస్తున్న దీక్ష ముగిసినట్లు అయింది. నీట్ పరీక్ష ప్రశ్నాపత్రం లీక్, విద్యావ్యవస్థలోని లోపాల నేపథ్యంలో కేంద్ర విద్యాశాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ రాజీనామా చేయాలని డిమాండ్ చేస్తూ సోనమ్ వాంగ్‌చుక్ నిరాహార దీక్ష చేపట్టారు. జూన్ 28వ తేదీన ఢిల్లీలోని జంతర్ మంతర్ వద్ద ఆయన ఈ దీక్ష ప్రారంభించారు. అయితే ఢిల్లీ హైకోర్టు ఆదేశాల నేపథ్యంలో జంతర్ మంతర్ వద్ద ఆయన చేస్తున్న దీక్షను పోలీసులు భగ్నం చేశారు. అనంతరం ఆయన్ని సఫ్దర్ జంగ్ ఆసుపత్రికి తరలించారు. అక్కడ కూడా ఆయన తన దీక్షను కొనసాగించారు. సోనమ్ ఆరోగ్యం నిలకడగా ఉందని ఆయన ఆరోగ్య పరిస్థితిపై ఆసుపత్రి వైద్యులు ఆదివారం హెల్త్ బులెటిన్ విడుదల చేశారు. కాక్రోచ్ పార్టీ జులై 20వ తేదీన చేపట్టిన చలో పార్లమెంట్ యాత్రకు కూడా ఆయన మద్దతు ప్రకటించిన విషయం విదితమే.

# ప్రభుత్వ విద్యను ప్రైవేటీకరిస్తే ప్రజలే గుణపాఠం చెబుతారు

(మొదటి పేజీ తరువాయి)

టెండర్లు ఖరారు చేయడం వల్ల ప్రభుత్వంపై వందల కోట్ల రూపాయల అదనపు భారం పడుతోందన్నారు. టెండర్లలో జరిగిన అవకతవకలపై ప్రభుత్వం వెంటనే శ్వేతపత్రం విడుదల చేయాలని డిమాండ్ చేశారు. గ్రామీణ ప్రాంతాల్లో ప్రభుత్వ పాఠశాలలను బలహీనపరిచి కార్పొరేట్ విద్యాసంస్థలకు రెడ్ కార్పెట్ పరుస్తున్నారని కవిత విమర్శించారు. పాఠశాలలు ప్రారంభమై నెల రోజులు గడిచినా విద్యార్థులకు యూనిఫారాలు, అల్పాహార పథకం అందడం లేదని, మధ్యాహ్న భోజనంలో ఇచ్చే కోడిగుడ్డు ధరను ప్రస్తుత మార్కెట్‌కు అనుగుణంగా పెంచి వారానికి ఐదు రోజులు అందించాలని ప్రభుత్వాన్ని కోరారు. సమీకృత పాఠశాలల పేరుతో గ్రామాల్లోని ప్రభుత్వ పాఠశాలలను మూసివేస్తే ముఖ్యంగా బాలికల విద్యపై తీవ్ర ప్రభావం పడుతుందని ఆందోళన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా జపాన్ ఓపెన్ సూపర్–750 బ్యాడ్మింటన్ టోర్నమెంట్‌లో విజేతగా నిలిచి ఈ ఘనత సాధించిన తొలి భారతీయురాలిగా చరిత్ర సృష్టించిన స్టార్ షట్లర్ పీవీ సింధూకు కవిత అభినందనలు తెలిపారు. గత రెండేళ్లుగా ఎన్నో క్లిష్ట పరిస్థితులు ఎదుర్కొన్నప్పటికీ ఆత్మవిశ్వాసాన్ని కోల్పోకుండా తిరిగి అగ్రస్థానానికి చేరుకోవడం దేశానికి గర్వకారణమని కొనియాడారు. కష్టకాలంలో క్రీడాకారులకు అండగా నిలవడమే నిజమైన క్రీడాస్ఫూర్తి అని పేర్కొన్నారు. కవితక్క అభినందనలకు స్పందించిన పీవీ సింధూ, ధన్యవాదాలు అక్క అంటూ కృతజ్ఞతలు తెలిపారు. తాను కష్టకాలంలో ఉన్నప్పటికీ, విజయాలు సాధించిన సమయంలోనూ తనకు ధైర్యం చెబుతూ ప్రోత్సహించిన వారిలో కవిత ఒకరని పేర్కొన్నారు.

# బాన్సువాడలో మళ్లీ గులాబీ జెండా ఎగరాలి

(మొదటి పేజీ తరువాయి)



ఈ సందర్భంగా కేటీఆర్ మాట్లాడుతూ. గతంలో బాన్సువాడలో గులాబీ జెండాను ఎగురవేశాం. పెద్దాయన పోచారంను గెలిపిస్తే పోయి పోయి మునిగిపోయే పడవ కాంగ్రెస్ పార్టీలో చేరిండని ఎద్దేవా చేశారు. ఆయన కాంగ్రెస్‌లో చేరి కుడిదిలో పడ్డ ఎలుకలా గిలగిలా కొట్టుకుంటున్నడు. ఈ సమావేశంలో కేటీఆర్ కాంగ్రెస్ ప్రభుత్వం, సీఎం రేవంత్ రెడ్డి, మాజీ మంత్రి పోచారం శ్రీనివాస్ రెడ్డిపై తీవ్రస్థాయిలో విమర్శలు గుప్పించారు. బాన్సువాడలో మరోసారి గులాబీ జెండా ఎగరేసే సమయం వచ్చిందని ఆయన అన్నారు. పోచారం శ్రీనివాస్ రెడ్డి బీఆరఎస్ తరఫున గెలిచి పార్టీ మారా రని, ప్రస్తుతం కాంగ్రెస్ పరిస్థితి కూడా బాగోలేదని ఆయనకు అర్థమైందన్నారు. ఈ గొంతులో ప్రాణం ఉన్నంత వరకు పార్టీ మారనని చెప్పిన పోచారం చివరకు మాట తప్పి పార్టీ మారారని ఆరోపించారు. స్పీకర్‌గా పనిచేసిన వ్యక్తి ఇప్పుడు తాను ఏ పార్టీలో ఉన్నారో చెప్పుకునే పరిస్థితి కూడా లేదని ఎద్దేవా చేశారు. పోచారం తన రాజకీయ భవిష్యత్తును తానే సమాధి చేసుకున్నారని విమర్శించారు. సీఎం రేవం త్ రెడ్డిపై కూడా కేటీఆర్ మండిపడ్డారు. ఎన్నికల ముందు ఎన్నో హామీలు ఇచ్చి ఇప్పుడు వాటిని అమలు చేయకుండా చేతులెత్తేశారని ఆరోపించారు. దేవుళ్లపై ఒట్టు పెట్టి కూడా అబద్దాలు చెబుతున్నారని విమర్శించారు. ఏ సభ పెట్టినా కేసీఆర్‌ను విమర్శిం చడమే సీఎం పనిగా మారిందన్నారు. రాష్ట్రంలో రై తులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని కేటీఆ ర్ అన్నారు. యరియా కోసం రైతులు ఇబ్బందులు పడుతున్నారని, షాపుల్లో ఎరువుల సంచులు లేకపోతే యాప్‌లో కనిపించినా ప్రయోజనం ఏమిటని ప్రశ్నించారు. ఢిల్లీకి పంపేందుకు సంచులు ఉంటున్నాయని, కానీ రైతులకు మాత్రం అందడం లేదని ఆరోపించారు. కాళేశ్వరం ప్రాజెక్టుపై కూడా కేటీఆర్ స్పందించారు. రెండు పిల్లర్లు కుంగి 31 నెల లు అవుతున్నా ఇప్పటి వరకు మరమ్మతులు ఎందు కు చేపట్టలేదని ప్రభుత్వాన్ని ప్రశ్నించారు. కన్నెపల్లి నుంచి ప్రతిరోజూ నీరు కిందకు వెళ్తున్నా పంపింగ్ చేయడం లేదన్నారు. రిజర్వాయర్లు డెడ్ స్టోరేజ్‌కు వెళ్తే ప్రభుత్వం మాత్రం 'కోల్డ్ స్టోరేజ'లోకి వెళ్లిపో యిందని ఎద్దేవా చేశారు.

# హయత్ నగర్ ద్వారకమై నగర్ నివాసుల సంక్షేమ సంఘం అధ్యక్షులుగా రాచకొండ కిష్టయ్య



హైదరాబాద్, జులై 20 (వార్తా వేదిక సూర్య):

రంగారెడ్డి జిల్లా హయత్ నగర్ ద్వారకామై నగర్ నివాసుల సంక్షేమ సంఘం అధ్యక్షులుగా రాచకొండ కిష్టయ్య అధ్యక్షులుగా, ప్రధాన కార్యదర్శిగా ఎంఎం రావుల ప్యానెల్ గెలుపొందారు. రాచకొండ కిష్టయ్య తమ సమీప అభ్యర్థి సురేందర్ పై 142 ఓట్ల మెజార్టీతో గెలుపొందారు. వైస్ ప్రెసిడెంట్‌లుగా వి.మనోహర్ దేవి పి.వెంకటేష్ యాదవ్, జనరల్ సెక్రటరీగా ఎంఎం రావు ఆర్గనైజింగ్ సెక్రటరీగా జి.మల్లేష్ గౌడ్ జాయింట్ సెక్రెటరీ లుగా శ్రీ విష్ణుమూర్తి వై రాజ్ కుమార్ ట్రెజరర్ గా కే సునీతలు అత్యధిక మెజారిటీతో. రాచకొండ కిష్టయ్య ప్యానల్ నుండి 8మంది అభ్యర్థులు ప్యానెల్ మొత్తం గెలుపొందడం పై కాలనీవాసులు హర్షం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా నూతన అధ్యక్షులు రాచకొండ కిష్టయ్య మాట్లాడుతూ ద్వారకామై నగర్ కాలనీ అభివృద్ధికి అహర్నిశలు తోడ్పడుతూ కాలనీ అభివృద్ధి చేస్తానని తెలిపారు. కాలనీవాసులకు ఏ ఆపద వచ్చిన ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటానని రాచకొండ కిష్టయ్య తెలిపారు. రాచకొండ కిష్టయ్య గతంలో గుండ్రంపల్లి సర్పంచ్‌గా, సింగిల్విండో చైర్మన్‌గా పనిచేశారు. ఈ కార్యక్రమంలో మన్నె రాజేందర్ రెడ్డి, బి.శ్రీనివాసరావు, ఏవి.సుబ్బారెడ్డి, రామచంద్రరావు, శ్రీనివాస్ మూర్తి పాల్గొన్నారు.



## సజావుగా సమావేశాలు సాగాలి

(మొదటి పేజీ తరువాయి)

ప్రైవేటు సంస్థలు ఉన్నాయి. స్కైరూట్ స్టార్టప్ బృందం సగటు వయసు 28 ఏళ్లని నాకు తెలిసింది. ఇక్కడ నేను 56 ఏళ్ల యువకుడి గురించి మాట్లాడటం లేదని పరోక్షంగా రాహుల్‌ను ఉద్దేశించి మోదీ అన్నారు. యువత సాధించిన ఈ విజయం యాదృచ్ఛికం కాదు. మన దేశ యువత సామర్థ్యం, ఆకాంక్షలు అంతరిక్షం వలే హద్దుల్లేనివని చెప్పే సందేశం ఇదని ప్రధాని ప్రశంసించారు. రాజస్థాన్‌లో అతిపెద్ద ఆయిల్ రిఫైనరీని దేశానికి అంకితం చేశామని వెల్లడించారు. ఒక సెమీ కండక్టర్ ప్లాంట్, గ్రీన్ హైడ్రోజన్ రైలును ప్రారంభించామని తెలిపారు. యుద్ధంతో చాలా దేశాలకు నష్టం జరుగుతోందని చెప్పారు. చమురు ధరలు అమాంతం పెరుగుతు న్నాయని తెలిపారు. 7.7శాతం గ్రోత్‌రేట్ భారత్ నమోదు చేస్తోందని ప్రధాని మోదీ పేర్కొన్నారు.

## మేడిగడ్డ మరమ్మతులకు రంగం సిద్ధం

(మొదటి పేజీ తరువాయి)

నిర్వహణలోకి తీసుకురాబోమని వెల్లడించారు. సెంట్రల్ వాటర్ అండ్ పవర్ రీసెర్చ్ స్టేషన్, నేషనల్ జియోఫిజికల్ రీసెర్చ్ ఇన్‌స్టిట్యూట్ వంటి దేశంలోని అత్యున్నత సాంకేతిక సంస్థలు నేల స్వభావం, పునాదులు, కాంక్రీట్ నిర్మాణం, ఇతర నిర్మాణ భాగాలపై విస్తృత స్థాయిలో పరీక్షలు నిర్వహించాయని మంత్రి తెలిపారు. ప్రస్తుతం ఆ పరీక్షలు దాదాపు పూర్తయ్యాయని, వాటి ఫలితాలను ఐఐటీ బొంబాయికి పంపించగా, అక్కడ నిపుణులు సమగ్ర పునరుద్ధరణ డిజైన్లను సిద్ధం చేస్తున్నారని చెప్పారు. ప్రాథమిక అంచనాల ప్రకారం డయాఫ్రం వాల్ నిర్మాణం పునరుద్ధరణలో భాగం కావచ్చని భావిస్తున్నప్పటికీ, అన్ని సాంకేతిక నివేదికలను పరిశీలించిన అనంతరమే తుది మరమ్మతుల విధానాన్ని నిర్ణయిస్తామని మంత్రి స్పష్టం చేశారు. కేంద్ర ప్రభుత్వం ఏర్పాటు చేసిన సాంకేతిక పర్యవేక్షణ కమిటీ, జాతీయ ఆనకట్టల భద్రతా ప్రాధికార సంస్థ , కేంద్ర జల సంఘం సూచనలకు అనుగుణంగానే రాష్ట్ర ప్రభుత్వం పునరుద్ధరణ కార్యక్రమాన్ని అమలు చేస్తుందని తెలిపారు. పునరుద్ధరణ ప్రక్రియను మరింత సమర్థవంతంగా నిర్వహించేందుకు భారత సైన్యంలో సేవలందించిన అనుభవజ్ఞులైన ఇంజినీర్ల సేవలను ప్రభుత్వం వినియోగిస్తోందని, కల్నల్ పరిక్షిత్ మెహ్రా నేతృత్వంలోని సమన్వయ కమిటీ పరీక్షలు, సాంకేతిక ప్రణాళికలను పర్యవేక్షిస్తూ పారదర్శకత, నాణ్యతకు అత్యంత ప్రాధాన్యం ఇస్తోందని వెల్లడించారు.

## 'క్యూర్'లో ఎల్ఐజీ స్కీమ్ ప్రారంభం

(మొదటి పేజీ తరువాయి)

దరఖాస్తుల స్వీకరిస్తారని మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి తెలిపారు. మీసేవ, వాట్సప్, వెబ్‌సైట్ ద్వారా అప్లై చేసుకోవచ్చు. దరఖాస్తు ఫీజు రూ.100, ఈఎండీ రూ.10 వేలు ఉంటుంది. ఫ్లాటు రాని వారికి ఈఎండీ రూ.10 వేలు తిరిగి చెల్లిస్తారు. ఫ్లాటు పదేళ్ల పాటు అమ్మరాదని అద్దెకు ఇవ్వరాదని షరతు ఉంది. కుటుంబంలో ఒకరికి దరఖాస్తు చేసుకునే అవకాశం ఉంటుంది. క్యూర్ పర్శిధిలో ఇల్లు, స్థలం లేని వారికి తొలివిడతలో ప్రాధాన్యం ఇస్తాం అన్నారు. రాష్ట్ర ఆర్థిక పరిస్థితి సహకరించకపోయినా సంక్షేమం కొనసాగిస్తున్నాం. చివరి పేద వ్యక్తి వరకు ఇల్లు ఇవ్వాలనేదే ఇందిరమ్మ ప్రభుత్వ లక్ష్యం. ఇల్లు నిర్మాణానికి ఇప్పటి వరకు రూ.5 లక్షలు ఇచ్చాం. భవిష్యత్తులో వందకు వంద శాతం ఇచ్చేలా ప్రయత్నిస్తాం. క్యూర్ ప్రాంతంలోనే ఇళ్ల కోసం 8.50 లక్షల అప్లికేషన్లు వచ్చాయి. మాటలు చెప్పి తప్పించుకోము.చేతల్లో చేసి చూపిస్తాం. ఎకరం రూ.300 కోట్లు పలికినా పేదవాడి కల నేరవేర్చేందుకు ఇల్లు నిర్మించి ఇస్తాం. వివాదాలు లేని ప్రాంతాల్లో పేదవాడికి ఇల్లు నిర్మించి ఇస్తాం. నియోజకవర్గాన్ని యూనిట్‌గా తీసుకుని ఇల్లు నిర్మించి ఇస్తాం అని అన్నారు. లబ్ధిదారు 10 ఏళ్ల వరకు ఫ్లాట్ అమ్మకునే అవకాశం లేద న్న పొంగులేటి అవసరాల కోసం బ్యాంక్‌లో తనఖా పెట్టుకునే లా అవకాశం ఇస్తున్నామని తెలిపారు.

## 2రోజులు కొడంగల్‌లో సిఎం పర్యటన

(మొదటి పేజీ తరువాయి)

సమీక్షించనున్నారు. రాత్రికి కొడంగల్ లోనే బస చేయనున్న ముఖ్యమంత్రి, బుదశా రం 10 గంటలకు స్థానిక నాయకులు, సమీక్ష నిర్వహించనున్నారు. అనంతరం తిరిగి హైదరాబాద్ చేరుకోనున్నట్లు ప్రకటించారు.



## యువత చెడు వ్యసనాలకు దూరంగా ఉండాలి

- ఎస్ఐలు అజయ్ భార్గవ్, నర్సిరెడ్డి

చౌటుప్పల్, జులై 20 (వార్తా వేదిక సూర్య):

యువత మద్యం, డ్రగ్స్‌కు దూరంగా ఉండాలని చౌటుప్పల్ ఎస్సైలు అజయ్ భార్గవ్, నర్సిరెడ్డి లు కోరారు. సోమవారం సాయంత్రం యాదాద్రి భువనగిరి జిల్లాలోని చౌటుప్పల్ మున్సిపాలిటీ పరిధిలోని పదో వార్డు బిసి కాలనీలో మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి ఆదేశాలతో పోలీస్ శాఖ ఆధ్వర్యంలో మద్యం డ్రగ్స్ అవగాహన సదస్సు నిర్వహించారు. మద్యం డ్రగ్స్ గురించి వార్డులో ప్రజలకు, యువతకు అవగాహన సదస్సు నిర్వహించి వారికి అవగాహన కల్పించారు. గ్రామాలలో మద్యం నిర్మూలమే ధ్యేయంగా పనిచేస్తున్నామని తెలిపారు. మద్యం అమ్మితే కట్టిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. యువత మద్యానికి, గంజాయికి అలవాటు పడి వారి జీవితాలను నాశనం చేసుకుంటున్నారని వారు తెలిపారు, యువత తాగితే తన జీవితం సర్వసం కోల్పోవాల్సి వస్తుందని గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో పదో వాడు కౌన్సిలర్ దీప రమ్య రాజు, పదో వార్డ్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పోలోజు శ్రీనివాస చారి, నాయకులు బొడిగె బాలకృష్ణ గౌడ్, సామిడి రాఘవరెడ్డి, ఎండి చాంద్ పాషా, చింతల మహేందర్, దీప నరేష్, ఎస్కే ఆజామ్, ఎస్.కె సమీర్, సంద గళ్ళ కిరణ్ గౌడ్, మెరుగు ప్రవీణ్, ఎక్కలా దేవి హరి, గోశిక వెంకటేశం,ఆశా వర్కర్ ఎల్. శ్యామల, అంగన్వాడి టీచర్ రుయినా బేగం, మహిళా సంఘం ఆర్. పి. పోలోజు హేమలత తదితరులు పాల్గొన్నారు.




# అడవుల్లో విద్యా దీపం వెలిగించిన దాతృత సేవా సంస్థ

**ఆదివాసి చిన్నారుల భవిష్యత్తుకు ఆశాకిరణం**

**ఆదివాసి విద్యార్థులకు స్కూల్ బ్యాగులు, నోట్‌బుక్స్, పెన్నులు, పెన్సిళ్లు తదితర విద్యా సామగ్రిని అందజేత**



రాజేంద్రనగర్, జులై 20 ( వార్త వేదిక సూర్య ) :
అడవుల్లోని మారుమూల గిరిజన గ్రామాలకు విద్య వెలుగు చేరాలనే సంకల్పంతో దాతృత సేవా సంస్థ చేపట్టిన సేవా కార్యక్రమం అందరి ప్రశంసలు అందుకుంది. భద్రాచలంలోని చిన్న అరుణాచల దేవాలయ వ్యవస్థాపకులు శ్రీశ్రీ శివనాగ స్వామి మార్గదర్శకత్వంలో చర్ల మండలంలోని బోదనెల్లి, కొర్కటంపాడు, ఎర్రబోరు, కుర్నపల్లి, రామచంద్రాపురం తదితర అటవీ ప్రాంతాల్లో నివసిస్తున్న ఆదివాసి విద్యార్థులకు స్కూల్ బ్యాగులు, నోట్‌బుక్స్, పెన్నులు, పెన్సిళ్లు తదితర విద్యా సామగ్రిని అందజేశారు.

ఈ సందర్భంగా శ్రీశ్రీ శివనాగ స్వామి మాట్లాడుతూ, విద్యే జీవితాన్ని మార్చే మహాశక్తి. ఈరోజు అడవిలో చదువుకుంటున్న చిన్నారులే రేపటి భారత నిర్మాణ శిల్పులు. అవకాశాలు లేని చోట అవకాశాలు కల్పించడం నిజమైన సేవ అని అన్నారు.

దాతృత ఫౌండేషన్ వ్యవస్థాపకులు అధిక కార్తీక్ మాట్లాడుతూ, ఆధునిక విద్యతో పాటు భారతీయ సంస్కృతి, సనాతన ధర్మ విలువలు కూడా ప్రతి చిన్నారిలో పెంపొందాలని సూచించారు. రామాయణం, మహాభారతం, భగవద్గీత వంటి మహాగ్రంథాలు వ్యక్తిత్వ వికాసానికి, నైతిక విలువలకు మార్గదర్శకాలని పేర్కొన్నారు. దాతృత సేవా సంస్థ అధ్యక్షులు నామ శ్రావణ్ మాట్లాడుతూ, ఇది ఒక్కరోజు కార్యక్రమం కాదని, వనవాసి పిల్లల విద్య, ఆరోగ్యం, సంక్షేమం కోసం భవిష్యత్తులో మరిన్ని సేవా కార్యక్రమాలు చేపడతామని తెలిపారు. ఉదయం నుంచి రాత్రి వరకు దట్టమైన అడవులు, కొండదారుల్లో కాలినడకన, ట్రాక్టర్లపై ప్రయాణిస్తూ గిరిజన గ్రామాలకు చేరుకుని సేవలు అందించిన స్వచ్ఛంద సేవకుల అంకితభావం ప్రతి ఒక్కరినీ కదిలించింది. సౌకర్యాలు లేని ప్రాంతాల్లో ఒక స్కూల్ బ్యాగ్ అందుకున్న చిన్నారి ముఖంపై మెరిసిన చిరునవ్వు సేవకు అసలైన అర్థాన్ని చాటిచెప్పింది.

ఈ కార్యక్రమానికి చర్ల మండల పెద్దలు, వనవాసి కళ్యాణ్ పరిషత్ సభ్యులు, గ్రామ సర్పంచ్‌లు, భాగ్యనగర్‌కు చెందిన దాతృత ఫౌండేషన్ సభ్యులు విశేష సహకారం అందించారు. అలాగే స్కూల్ బ్యాగుల పంపిణీకి సహకరించిన స్రవంతి, హర్షిత్, అర్జున్, అర్జున్ విహాన్ పేర్లపై వినోద్, హర్ష, శ్రీహరిలకు దాతృత ఫౌండేషన్, గ్రామ పెద్దలు, ఆదివాసి చిన్నారులు కృతజ్ఞతలు తెలిపారు.



## "నేటి ధృవీకరణ.. రేపటి ప్రజాస్వామ్య పరిరక్షణ"

**బిఆర్ఎస్ నాయకులు - రాజేష్**

సికింద్రాబాద్, జులై 20(వార్త వేదిక సూర్య)
"నేటి ధృవీకరణ.. రేపటి ప్రజాస్వామ్య పరిరక్షణ" అని బౌద్ధనగర్ డివిజన్ బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు రాజేష్ అన్నారు. సోమవారం మాజీ డిప్యూటీ స్పీకర్ సికింద్రాబాద్ శాసనసభ్యులు తీగుళ్ళ పద్మారావు గౌడ్ ఆదేశాల మేరకు డివిజన్ పరిధిలోని ఓటరు జాబితాలో పేరు నమోదు, చిరునామా మార్పు, పేరు సవరణ, తొలగింపు వంటి సేవలను సులభంగా పొందేందుకు సంబంధిత బిఎల్ఓ లు మరియు ఎస్ఐఆర్ హెల్ప్ డెస్కులు ప్రజలకు అందుబాటులో ఉన్నాయి. ఈ సందర్భంగా బిఆర్ఎస్ నాయకులు రాజేష్ మాట్లాడుతూ...ఓటర్లందరూ అవసరమైన పత్రాలతో సమీపంలోని హెల్ప్ డెస్క్‌ను లేదా తమ బూత్ స్థాయి అధికారిని బిఎల్ఓ ను సంప్రదించి ప్రత్యేక ఓటరు జాబితా సవరణ కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకోవాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ నాయుకులు సురేష్, బకర్, ముజఫర్, ఇమ్రాన్ తదితరులు పాల్గొన్నారు.

## రూ.90.20 లక్షలతో రాజేంద్రనగర్‌లో సిమెంట్ కాంక్రీట్ రోడ్ల నిర్మాణాలకు శంకుస్థాపన

**- ప్రజలకు నాణ్యమైన రహదారులు, డ్రైనేజీ, తాగునీరు వంటి సౌకర్యాలు అందించేందుకు ప్రభుత్వం కట్టుబడి ఉంది : ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్**

రాజేంద్రనగర్, జులై 20 ( వార్త వేదిక సూర్య ) :



రాజేంద్రనగర్ నియోజకవర్గంలో మౌలిక వసతుల అభివృద్ధికి మరో కీలక అడుగు పడింది. గ్రేటర్ హైదరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ ఆధ్వర్యంలో మొత్తం రూ.90.20 లక్షల అంచనా వ్యయంతో రెండు సిమెంట్ కాంక్రీట్ (సీసీ) రోడ్ల నిర్మాణ పనులకు శంకుస్థాపన జరిగింది. ఈ పనులు పూర్తయితే స్థానిక ప్రజలకు మెరుగైన రవాణా సౌకర్యాలు అందు బాటులోకి రావడంతో పాటు, వర్షాకాలంలో ఎదురయ్యే రహదారి సమస్యలకు శాశ్వత పరిష్కారం లభించనుంది. అభివృద్ధి పనుల్లో భాగంగా రాజేంద్రనగర్ డివిజన్ పరిధిలోని న్యూ గ్రీన్ సిటీ కాలనీ, వార్డు నెం.120లో రూ.67.80 లక్షల వ్యయంతో నూతన సిమెంట్ కాంక్రీట్ రోడ్డు నిర్మాణం చేపట్టనున్నారు. అలాగే బుద్వేల్‌లోని సిగ్నేచర్ అపార్ట్‌మెంట్ సమీపంలో, వార్డు నెం.120లో రూ.22.40 లక్షల వ్యయంతో మరో సిమెంట్ కాంక్రీట్ రోడ్డు నిర్మించనున్నారు. ఈ నిర్మాణ పనులకు రాజేంద్రనగర్ ఎమ్మెల్యే టి. ప్రకాష్ గౌడ్ శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ, నియోజకవర్గంలోని ప్రతి కాలనీలో మౌలిక వసతుల కల్పనకు ప్రాధాన్యత ఇస్తున్నామని, ప్రజలకు నాణ్యమైన రహదారులు, డ్రైనేజీ, తాగునీరు వంటి సౌకర్యాలు అందించేందుకు ప్రభుత్వం కట్టుబడి ఉందని తెలిపారు. అభివృద్ధి పనులు నిర్ణీత గడువులో నాణ్యతతో పూర్తి చేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకురావాలని అధికారులను ఆదేశించారు. కార్యక్రమంలో స్థానిక ప్రజాప్రతినిధులు, అధికారులు, నాయకులు, కాలనీవాసులు, ప్రజలు పాల్గొని అభివృద్ధి పనులు ప్రారంభమైనందుకు హర్షం వ్యక్తం చేశారు.

## జయ శంకర్ కాలనీ ఫేస్2 నూతన కమిటీ సభ్యుల సన్మానం కార్యక్రమంలో పాల్గొన పట్వారీ శశిధర్

కూకట్ పల్లి జులై 20 (వార్త వేదిక సూర్య)



"ఆల్విన్ కాలనీ డివిజన్ ఎల్లమ్మబండ జయ శంకర్ కాలనీ ఫేస్2 నివాసులు మెహమ్మద్ రఫీక్ గారు కాలనీ నూతన అధ్యక్షుడిగా ఎంపికైన విషయం తెలిసిందే,కావున కాలనీలో నూతన కమిటీ ఏర్పాటు చేయటం జరిగింది.నూతన కమిటీ సభ్యులు సన్మానం కార్యక్రమానికి ప్రముకులు "ఉమ్మడి ఆల్విన్ కాలనీ డివిజన్ మాజీ కార్పొరేటర్" దొడ్ల వెంకటేష్ గౌడ్ గారు,"ఉమ్మడి ఆల్విన్ కాలనీ 124 డివిజన్" పట్వారీ శశిధర్ గారు మరియు "రంగారెడ్డి జిల్లా డీసీసీ సెక్రటరీ"సత్తూరి శిరీష గారిని ముఖ్యఅతిధులుగా ఆహ్వానించటం జరిగింది.వారి ఆహ్వానంమేరకు కార్యక్రమంలో పాల్గొన ప్రముకులను కమిటీ సభ్యులు మర్యాదపూర్వకంగా శాలువాతో సత్కరించి ఆహ్వానించటం జరిగింది.కమిటీ సభ్యులు అందరిని కుడా మర్యాదపూర్వకంగా శాలువాతో సత్కరించి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మొహమ్మద్ రఫీ యువకుడు చిన్న వయసులోనే కాలనీ ప్రజల ప్రేమ, అండదండలతో గొప్ప స్థాయికి ఎదిగి నేడు కాలనీ "నూతన అధ్యక్షుడిగా" ఎంపికైనందుకు చాలా సంతోషంగా ఉందని అన్నారు. మీ నాయకత్వంలో కాలనీ మరింత అభివృద్ధి చెందాలని, ప్రజల సమస్యలను సమర్థవంతంగా పరిష్కరించి అందరి అభిమానాన్ని పొందాలని,ప్రజలకు ఉత్తమ సేవలు అందించాలని మనస్ఫూర్తిగా ఆకాంక్షిస్తున్నాము అని అన్నారు.ఎటువంటి సమస్యలు ఐనా సరే తమ దృష్టికి తీస్కొని వస్తే వీలైనంత త్వరగా పరిష్కరిస్తాం అని తెలియజేశారు.. ఈ కార్యక్రమంలో నాయకులు, కమిటీ సభ్యులు మహమ్మద్ రఫీ (జై శంకర్ కాలనీ ప్రెసిడెంట్),రాజమణి,కె.విజయ్ కుమార్, ఐ.అంజలి, శివ రాం ,ప్రభాకర్, శాంతి, శ్యామ్, వినోద్, విజయలక్ష్మి కాలనీవాసులు, యువకులు మరియు టీం పట్వారీ తదితరులు పాల్గొన్నారు.

## అమరుల యాదిలో గీతన్నల చైతన్య యాత్ర పోస్టర్ ఆవిష్కరణ

**కే జి కే స్ రాష్ట్ర కమిటీ సభ్యుడు బండ పల్లి శంకరయ్య గౌడ్**

**మండల అధ్యక్షులు యాదండ్ల పరం దామ గౌడ్**



బచ్చన్న పేట జులై 20 ( వార్త వేదిక సూర్య )
కల్లు గీత కార్మిక సంఘం ఆధ్వర్యంలో మానుకోట నుండి ట్యాంక్ బండ్, హైదారాబాద్ వరకు తలపెట్టిన అమరుల యాదిలో గీతన్నల చైతన్య యాత్ర వాల్ పోస్టర్ ను కేసిరెడ్డిపల్లి గౌడ సంఘం చేతుల మీదగా ఆవిష్కరించడం జరిగింది అని కే జి కే స్ రాష్ట్ర కమిటీ సభ్యుడు బండ పల్లి శంకరయ్య అన్నారు . ఈ కార్యక్రమంలో రాష్ట్ర కమిటీ సభ్యుడు బండపల్లి శంకరయ్య గౌడ్, మండల అధ్యక్షులు యాదండ్ల పరందామ గౌడ్, గ్రామ కమిటీ అధ్యక్షులు యాదండ్ల శ్రీనివాస్ గౌడ్, సర్దార్ సర్వాయి పాపప్ప గౌడ యూత్ ఉపాధ్యక్షులు బైరగొని రాజేష్ గౌడ్ మరియు గౌడ సంఘం సభ్యులు, పెద్దలు మరియు యూత్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## బాలనగర్ డివిజన్‌లో పులి శివా గౌడ్ ఆధ్వర్యంలో ఎస్ఐఆర్



కూకట్ పల్లి జులై 20 (వార్త వేదిక సూర్య)
ఈ సందర్భంగా బండి రమేష్ గారు కార్యక్రమంలో పాల్గొని నిర్వాహకులను అభినందించారు. ప్రజలతో మమేకమై వారి సమస్యలను తెలుసుకుంటూ, కాంగ్రెస్ పార్టీ ప్రజల సంక్షేమం కోసం నిరంతరం కృషి చేస్తోందని పేర్కొన్నారు. పార్టీ కార్యకర్తలు ప్రజలతో నిత్యం అనుసంధానమై ప్రభుత్వ సంక్షేమ పథకాలను ప్రజలకు చేరవేయాలని సూచించారు.

కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించిన పులి శివా గౌడ్‌తో పాటు పాల్గొన్న కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలను బండి రమేష్ గారు అభినందించారు. బాలనగర్ డివిజన్‌లో కాంగ్రెస్ పార్టీ మరింత బలోపేతం కావడానికి ప్రతి కార్యకర్త సమష్టిగా పనిచేయాలని ఆయన పిలుపునిచ్చారు.

ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ పుష్ప రెడ్డి, శ్రీకాంత్ పటేల్, తూము వేణు, రామ్మోహన్, మదన్మోహన్, శ్రీకాంత్ గౌడ్, మరియు యువజన నాయకులు, మహిళా నాయకులు మరియు పెద్ద సంఖ్యలో ప్రజలు పాల్గొన్నారు.

# ప్రతి అర్హుడూ ఓటరే లక్ష్యం..

**తార్నాకలో ఎస్ఐఆర్ డ్రైవ్**

**బిఆర్ఎస్ నాయకురాలు - మురారి స్మితా కోటేష్ గౌడ్**



సికింద్రాబాద్, జులై 20(వార్త వేదిక సూర్య)
ప్రతి అర్హుడూ ఓటరే లక్ష్యం.. తార్నాకలో ఎస్ఐఆర్ డ్రైవ్ చేపట్టిన బిఆర్ఎస్ పార్టీ మహిళ సీనియర్ నాయకురాలు మురారి స్మితా కోటేష్ గౌడ్. సోమవారం మాజీ డిప్యూటీ స్పీకర్ సికింద్రాబాద్ శాసనసభ్యులు తీగుళ్ళ పద్మారావు గౌడ్ ఆదేశాల మేరకు తార్నాక డివిజన్‌లో సోమవారం స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ (ుూ×=) కార్యక్రమాన్ని విస్తృతంగా నిర్వహిస్తూ బిఎల్ఓ అఖిల తో కలిసి ఇంటింటికీ వెళ్లి ుూ×= అవగాహన పోస్టర్లను గృహాలు, అపార్ట్‌మెంట్ సముదాయాల్లో అంటిస్తూ ఓటర్లకు కార్యక్రమం ప్రాముఖ్యతను వివరించారు. అనంతరం అలాగే ఓటరు గుర్తింపు కార్డుల వివరాలను పరిశీలించి, కొత్త ఓటరు నమోదు, పేర్లు చేర్పించడం, వివరాల సవరణ, చిరునామా మార్పులు తదితర అంశాల్లో ప్రజలకు అవసరమైన సహాయాన్ని అందించారు. ప్రతి అర్హుడైన ఓటరు ఎన్నికల జాబితాలో పేరు నమోదు చేసుకునేలా ప్రజలను చైతన్యపరిచారు. ఈ సందర్భంగా బిఆర్ఎస్ పార్టీ నాయకురాలు మురారి స్మితా కోటేష్ గౌడ్ మాట్లాడుతూ..ప్రజలందరూ ప్రత్యేక ఓటరు జాబితా సవరణ కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకొని తమ ఓటరు వివరాలను సరిచూసుకుని అవసరమైన మార్పులు చేసుకోవాలని సూచించారు. ప్రజల భాగస్వామ్యంతో ఎన్నికల జాబితాను మరింత పారదర్శకంగా, సమగ్రంగా రూపొందించడమే ఈ కార్యక్రమం ముఖ్య ఉద్దేశ్యమని తెలిపారు.

# ఎస్ఐఆర్ ఫారం సమర్పించండి

**ఓటు హక్కును కాపాడుకోండి: గడ్డం శేఖర్ యాదవ్**



రాజేంద్రనగర్, జులై 20 ( వార్త వేదిక సూర్య ) :
ఓటరు గుర్తింపు కార్డు (ఈపిక్) ఉన్నంత మాత్రాన పేరు ఓటరు జాబితాలో శాశ్వతంగా ఉంటుందని భావించవద్దని నర్కుడ గ్రామ సర్పంచ్, శంషాబాద్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు గడ్డం శేఖర్ యాదవ్ సూచించారు. స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ (ఎస్ఐఆర్) ప్రక్రియలో భాగంగా ఫారం తప్పనిసరిగా సమర్పిం చాలని, లేకపోతే నిబంధనల ప్రకారం ఓటరు జాబితా నుంచి పేరు తొలగించే అవకాశం ఉందని తెలిపారు. తెలంగాణలో ఎస్ఐఆర్ ఫారం సమర్పణకు ఆగస్టు 3, 2026 చివరి తేదీ అని పేర్కొన్నారు. ప్రతి ఓటరు తమ బూత్ లెవల్ అధికారిని (బీఎల్ఓ) లేదా ఎన్నికల అధికారులను సంప్రదించి ఫారం సమర్పించాలని, ఎన్యూమరేషన్ ఫారాలను పూర్తి వివరాలతో నింపి తిరిగి అందజేయాలని కోరారు. ప్రజాస్వామ్యంలో ప్రతి ఓటు విలువైనదని, ప్రతి ఒక్కరూ తమ ఓటు హక్కును పరిరక్షించుకోవాలని గడ్డం శేఖర్ యాదవ్ పిలుపునిచ్చారు.



## షామా కాలనీలో స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ కార్యక్రమం నిర్వహణ

రాజేంద్రనగర్, జులై 20 ( వార్త వేదిక సూర్య ) :
రాజేంద్రనగర్ మండల పరిధిలోని శాస్త్రిపురం డివిజన్, షామా కాలనీలో ఉన్న మస్జిద్-ఏ-ఒమర్ షా వద్ద ఓటరు జాబితా స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ (ఎస్ఐఆర్) కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో రాజేంద్రనగర్ ఎంఆర్ఓ బొమ్మ రాములు, సూపర్‌వైజర్ షంషుద్దీన్, బీఎల్వో జనాబ్ హబీబ్ పాల్గొని ఓటరు నమోదు, సవరణల ప్రక్రియపై ప్రజలకు అవగాహన కల్పించారు.కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ శివరాంపల్లి, ఏఐఎంఐఎం ప్రాథమిక యూనిట్ అధ్యక్షుడు మహ్మద్ నగర్ మహ్మద్ జహంగీర్, షామా కాలనీ ఏఐఎంఐఎం ప్రాథమిక యూనిట్ అధ్యక్షుడు బాబా ఖాన్ సాహెబ్, మహ్మద్ సోహైల్, మహ్మద్ సయీద్, మహ్మద్ అయూబ్ తదితరులు పాల్గొన్నారు. ప్రజలు ఓటరు జాబితా సవరణను సద్వినియోగం చేసుకోవాలని అధికారులు సూచించారు.

## ఓటర్ల సౌకర్యార్థం బౌద్ధనగర్ లో ఎస్ఐఆర్ హెల్ప్ డెస్కులు

**బిఆర్ఎస్ నాయకులు - మంద జగన్**

సికింద్రాబాద్, జులై 20(వార్త వేదిక సూర్య)




ఓటర్ల సౌకర్యార్థం బౌద్ధనగర్ లో ఎస్ఐఆర్ హెల్ప్ డెస్కులు ఏర్పాటు చేశామని బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు, సికింద్రాబాద్ పద్మశాలి సంఘం అధ్యక్షులు, సికింద్రాబాద్ ఎస్సి, ఎస్టి, బిసి సెల్ ప్రెసిడెంట్ మంద జగన్ అన్నారు. మాజీ డిప్యూటీ స్పీకర్ సికింద్రాబాద్ శాసనసభ్యులు తీగుళ్ళ పద్మారావు గౌడ్ ఆదేశాల మేరకు డివిజన్ పరిధిలోని శకుంతల స్కూల్ మరియు ఏకాశిల మెడికల్ హాల్ వద్ద ప్రత్యేక ఎస్ఐఆర్ హెల్ప్ డెస్కులు ఏర్పాటు చేశారు. బూత్ నంబర్లు 180, 181, 182, 183 పరిధిలోని ఓటర్లు తమ ఓటరు జాబితాకు సంబంధించిన కొత్త నమోదు, పేరు సవరణ, చిరునామా మార్పు, వివరాల సవరణ, ఇతర సందేహాల నివృత్తి కోసం ఈ హెల్ప్ డెస్కులను సందర్శించి సేవలను పొందాలని నిర్వాహకులు కోరారు. ఈ సందర్భంగా బిఆర్ఎస్ నాయకులు మంద జగన్ మాట్లాడుతూ... ప్రతి ఒక్కరూ ఈ యొక్క అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో చింతకింది మల్లేష్ , సాయి తదితరులు పాల్గొన్నారు.

## నేడు శివరాంపల్లి పరిధిలో విద్యుత్ అంతరాయం..

**చెట్ల కొమ్మల తొలగింపు పనుల కోసం పవర్‌కట్**

రాజేంద్రనగర్, జులై 20 ( వార్త వేదిక సూర్య ) :



| Sl. No. | Name Of Sub-Station | Name of Feeder | Areas Affected | Date Of LC (HH:MM AM) | Duration | Purpose | Status |
|---|---|---|---|---|---|---|---|
| 1 | 33/11 KV KISMATHPUR SS | 11 KV ROCK CHURCH FEEDER 170111440202 | [illegible] | 21/JUL/2026 10:00 AM - 12:00 PM | 2:00:00 | Tree Cutting | Approved |
| 2 | 33/11 KV N.P.A. SS | 11 KV RAGHAVENDRA COLONY FEEDER 170112440106 | [illegible] | 21/JUL/2026 10:00 AM - 12:00 PM | 2:00:00 | Tree Cutting | Approved |
| 3 | 33/11 KV N.P.A. SS | 11 KV SAIBABANAGAR FEEDER 170112440107 | [illegible] | 21/JUL/2026 2:30 PM - 4:30 PM | 2:00:00 | Tree Cutting | Approved |
| 4 | 33/11KV SNEHITA HILLS | [illegible] HILLS) FEEDER 170111240306 | [illegible] | 21/JUL/2026 2:30 PM - 4:30 PM | 2:00:00 | Tree Cutting | Approved |

శివరాంపల్లి, కిస్మత్‌పూర్, ఎన్‌పీఏ, స్నేహిత హిల్స్ సబ్‌స్టేషన్ల పరిధిలో జూలై 21న విద్యుత్ సరఫరాలో అంతరాయం ఉండనుంది. విద్యుత్ తీగలకు తగులుతున్న చెట్ల కొమ్మలను తొలగించే పనుల కారణంగా ఈ పవర్‌కట్ అమలు చేస్తున్నట్లు అధికారులు తెలిపారు. ఉదయం 10:00 నుంచి 12:00 గంటల వరకు ఆదర్శ్ నగర్, అక్బర్ హిల్స్, బాబుల్ రెడ్డి నగర్, చింతల్‌మెట్, హసన్ నగర్, శివరాంపల్లి, ఇమాద్ నగర్ తదితర ప్రాంతాల్లో విద్యుత్ నిలిపివేస్తారు. మధ్యాహ్నం 2:30 నుంచి 4:30 గంటల వరకు సాయిబాబా నగర్, రాఘవేంద్ర కాలనీ, సులేమాన్ నగర్, మణికంఠ కాలనీ, బండ్లగూడ, గండంగూడ, హిమాయత్‌సాగర్ పరిసర ప్రాంతాల్లో కూడా విద్యుత్ సరఫరా నిలిపి వేయనున్నారు..విద్యుత్ వినియోగదారులు ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలని అధికారులు సూచించారు.

www.vaarthavedikasurya.com
వార్త వేదిక సూర్య తెలుగు దినపత్రిక
VAARTHA VEDHIKA SURYA - TELUGU DAILY
సంపుటి : 2
సంచిక : 62
మంగళవారం
21, జూలై 2026

# సరూర్‌నగర్ సభలో వ్యాఖ్యలపై పోలీసులకు ఫిర్యాదు

### సీఎం రేవంత్ రెడ్డి, రాహుల్ గాంధీ, ప్రియాంక గాంధీపై అనుచిత వ్యాఖ్యలు చేశారంటూ యూత్ కాంగ్రెస్ ఆగ్రహం
### యువతను రెచ్చగొట్టే వ్యాఖ్యలు సహించబోమని హెచ్చరిక




మహేశ్వరం జులై 20 వార్త వేదిక సూర్య

సరూర్‌నగర్‌లో ఇటీవల నిర్వహించిన బీఆర్ఎస్ యువ సంగ్రామ సభలో కొందరు విద్యార్థుల ముసుగులో పాల్గొన్న వ్యక్తులు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, లోక్‌సభ ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ, కాంగ్రెస్ జాతీయ ప్రధాన కార్యదర్శి ప్రియాంక గాంధీలపై అనుచిత వ్యాఖ్యలు చేశారంటూ మహేశ్వరం యూత్ కాంగ్రెస్ నాయకులు పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. ప్రజాస్వామ్యంలో రాజకీయ విమర్శలు సహజమేనని, అయితే వ్యక్తిగత దూషణలు, అవమానకర వ్యాఖ్యలు, యువతను రెచ్చగొట్టే ప్రసంగాలు చేయడం ప్రజాస్వామ్య స్ఫూర్తికి విరుద్ధమని వారు పేర్కొన్నారు. ఈ సందర్భంగా మాట్లాడిన యూత్ కాంగ్రెస్ నాయకులు రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత యువతకు ఉపాధి కల్పన, ఉద్యోగ నియామకాలు, విద్యా రంగ సంస్కరణలు, నియామక వ్యవస్థలో పారదర్శకత వంటి అంశాల్లో కీలక నిర్ణయాలు తీసుకుంటోందని పేర్కొన్నారు. నిరుద్యోగ యువతకు ఇచ్చిన హామీల అమలులో ప్రభుత్వం వేగంగా ముందుకు సాగుతోందని తెలిపారు. వారి వివరాల ప్రకారం, డిసెంబర్-2023 నుంచి రాష్ట్ర ప్రభుత్వం రికార్డు స్థాయిలో ఉద్యోగ నియామకాలు చేపట్టిందన్నారు. ఒకే ఏడాదిలో 53,310 ఉద్యోగాలను భర్తీ చేసి తెలంగాణ చరిత్రలోనే కొత్త రికార్డు నమోదు చేసిందని, రెండేళ్లలో దాదాపు 70 వేల ఉద్యోగాలను భర్తీ చేసిందని తెలిపారు. మెగా డీఎస్సీ ద్వారా 11,062 ఉపాధ్యాయ పోస్టులను భర్తీ చేయడంతో పాటు, గతంలో పెండింగ్‌లో ఉన్న 16,067 పోలీస్ కానిస్టేబుల్ పోస్టుల నియామక ప్రక్రియను పూర్తి చేసిందని వివరించారు. అదే విధంగా గ్రూప్-1, గ్రూప్-2, గ్రూప్-3, గ్రూప్-4 పరీక్షలను పారదర్శకంగా నిర్వహించడంతో పాటు టీఎస్‌పీఎస్సీ వ్యవస్థలో సంస్కరణలు చేపట్టి యూపీఎస్సీ తరహాలో మార్పులు తీసుకువచ్చిందని పేర్కొన్నారు. యువత ముందస్తు ప్రణాళికతో సిద్ధం కావడానికి వార్షిక జాబ్ క్యాలెండర్ ప్రవేశపెట్టడం, వయోపరిమితి సడలింపు కల్పించడం, ఇప్పటికే 31,798 కొత్త పోస్టులకు నోటిఫికేషన్లు జారీ చేసి నియామక ప్రక్రియను వేగవంతం చేయడం ప్రభుత్వ నిబద్ధతకు నిదర్శనమని తెలిపారు. విద్యారంగంలో మోడల్ స్కూళ్లు, అంతర్జాతీయ ప్రమాణాల విద్యా సంస్థల ఏర్పాటుపైనా ప్రభుత్వం దృష్టి సారించిందని పేర్కొన్నారు. ఈ నేపథ్యంలో కాంగ్రెస్ ప్రభుత్వం చేపడుతున్న కార్యక్రమాలను రాజకీయంగా ఎదుర్కోలేక బీఆర్ఎస్ నాయకత్వం యువతను తప్పుదోవ పట్టించే ప్రయత్నం చేస్తోందని యూత్ కాంగ్రెస్ నాయకులు ఆరోపించారు. ఈ సందర్భంగా బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్‌ను ఉద్దేశించి పలు ప్రశ్నలు సంధించారు. పదేళ్ల పాలనలో రెండు లక్షల ఉద్యోగాలు ఇస్తామని హామీ ఇచ్చి ఎందుకు లక్షా అరవై వేల ఉద్యోగాలకే పరిమితమయ్యారని, టీఎస్‌పీఎస్సీ ప్రశ్నాపత్రాల లీకేజీ ఘటనతో లక్షలాది నిరుద్యోగుల భవిష్యత్తు ఎందుకు దెబ్బతిన్నదని ప్రశ్నించారు. ప్రస్తుతం కాంగ్రెస్ ప్రభుత్వం పెద్ద ఎత్తున ఉద్యోగాల భర్తీ చేపడుతుండగా దానిని స్వాగతించకుండా విమర్శలు చేయడం వెనుక ఉద్దేశం ఏమిటని నిలదీశారు. సరూర్‌నగర్ సభలో కొందరు వ్యక్తులు ప్రజాప్రతినిధులపై దాడులు చేసేలా రెచ్చగొట్టే వ్యాఖ్యలు చేయడం అత్యంత బాధ్యతారాహిత్యమని, అలాంటి వ్యాఖ్యలు సమాజంలో ఉద్రిక్తతలకు దారితీసే అవకాశం ఉందని యూత్ కాంగ్రెస్ నాయకులు పేర్కొన్నారు. రాజకీయ ప్రయోజనాల కోసం యువతను రెచ్చగొట్టడం, అసభ్యకర వ్యాఖ్యలను ప్రోత్సహించడం మానుకోవాలని సూచించారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, రాహుల్ గాంధీ, ప్రియాంక గాంధీలపై అనుచిత వ్యాఖ్యలు చేసిన వారిపై చట్టపరంగా కఠిన చర్యలు తీసుకోవాలని పోలీసులకు ఫిర్యాదు చేసినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో మహేశ్వరం యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు, తూప్రాకుర్దు సర్పంచ్ రాజు గొల్లురి, యూత్ కాంగ్రెస్ జనరల్ సెక్రటరీ గణేష్, మహేశ్వరం మండల సర్పంచుల ఫోరం అధ్యక్షుడు, ఉప్పుగడ్డ తండా సర్పంచ్ రాజు నాయక్, శివగంగా దేవాలయ కమిటీ ఛైర్మన్ అల్లే కుమార్, ఏర్పుల శ్రీశైలం, నాగేందర్ నాయక్, రవి నాయక్, ఐఎన్‌టీయూసీ అధ్యక్షుడు నడికుడి శివ, ఒగ్గు శంకర్, పుట్లగారి చందు, ప్రభు నాయక్, యూత్ కాంగ్రెస్ నాయకులు, రాకేష్, శ్రీను, పలువురు కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.






## సేవ్య నాయక్ పరామర్శించిన కాంగ్రెస్ నాయకులు

మహేశ్వరం, జూలై 20: వార్త వేదిక సూర్య

మహేశ్వరం మండల పరిధిలోని ఎన్డీ తండా గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షుడు సేవ్య నాయక్ కొంతకాలంగా పక్షవాతం (పారాలసిస్)తో అనారోగ్యానికి గురై చికిత్స పొందుతున్నారు. ఈ విషయం తెలుసుకున్న మహేశ్వరం కాంగ్రెస్ పార్టీకి చెందిన పలువురు నాయకులు సోమవారం ఆయన నివాసానికి వెళ్లి పరామర్శించారు. సేవ్య నాయక్ ఆరోగ్య పరిస్థితిని కుటుంబ సభ్యులను అడిగి తెలుసుకున్న నాయకులు, ఆయన త్వరగా పూర్తిస్థాయిలో కోలుకుని మళ్లీ పార్టీ కార్యక్రమాల్లో చురుకుగా పాల్గొనాలని ఆకాంక్షించారు. అనారోగ్యం కారణంగా ఎలాంటి ఆందోళనకు గురికావద్దని, ధైర్యంగా ఉండాలని, మనోధైర్యంతో చికిత్స కొనసాగిస్తే త్వరలోనే ఆరోగ్యం మెరుగుపడుతుందని భరోసా కల్పించారు. అదే విధంగా పార్టీ నాయకులు, కార్యకర్తలు ఎప్పటికప్పుడు అండగా ఉంటారని, అవసరమైన సహకారం అందించేందుకు సిద్ధంగా ఉంటామని పేర్కొన్నారు. సేవ్య నాయక్ త్వరగా కోలుకోవాలని ఆకాంక్షిస్తూ ఆయన కుటుంబ సభ్యులకు కూడా ధైర్యం చెప్పారు. ఈ పరామర్శ కార్యక్రమంలో మహేశ్వరం యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు, తూప్రాకుర్దు సర్పంచ్ రాజు గొల్లూరి, యూత్ కాంగ్రెస్ జనరల్ సెక్రటరీ గణేష్, మహేశ్వరం మండల సర్పంచుల ఫోరం అధ్యక్షుడు, ఉప్పుగడ్డ తండా సర్పంచ్ రాజు నాయక్, శివగంగా దేవాలయ కమిటీ చైర్మన్ అల్లే కుమార్, ఏర్పుల శ్రీశైలం, నాగేందర్ నాయక్, రవి నాయక్, ఐఎన్‌టీయూసీ అధ్యక్షుడు నడికుడి శివ, ఒగ్గు శంకర్, పుట్లగారి చందు, ప్రభు నాయక్, యూత్ కాంగ్రెస్ నాయకులు రాకేష్, శ్రీను, ఇతర కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.




## ఉపాధ్యాయ, ఉద్యోగుల సమస్యల పరిష్కారానికి ఆగస్టు 1న తపస్ మహాధర్నా

### - రాజేంద్రనగర్‌లో మహాధర్నా పోస్టర్ ఆవిష్కరణ

రాజేంద్రనగర్, జులై 20 ( వార్త వేదిక సూర్య ) :

రాజేంద్రనగర్ ఉపాధ్యాయులు, ఉద్యోగులు, పెన్షనర్ల సమస్యల పరిష్కారం కోసం తెలంగాణ ప్రాంత ఉపాధ్యాయ సంఘం (తపస్) ఆధ్వర్యంలో ఆగస్టు 1న హైదరాబాద్ ఇందిరా పార్క్ వద్ద నిర్వహించనున్న మహాధర్నా పోస్టర్‌ను సోమవారం రాజేంద్రనగర్ ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో రాజేంద్రనగర్ మండల విద్యాధికారి శంకర్ రాథోడ్, రాజేంద్రనగర్ కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు జూపల్లి శ్రీనివాసరావు, తపస్ రాష్ట్ర సంఘటనా కార్యదర్శి కె. హనుమంత్ రావు పాల్గొన్నారు. తపస్ మండల అధ్యక్షులు మదగని బాలకృష్ణ, ప్రధాన కార్యదర్శి గుంజరి బాలకృష్ణ, జిల్లా కార్యవర్గ సభ్యులు శ్రీనివాసరెడ్డి, మహిళా కన్వీనర్ విజయమ్మ, ఉపాధ్యక్షురాలు నాగరాణి, తపస్ సభ్యులు, మండల ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

ఈ సందర్భంగా తపస్ నాయకులు మాట్లాడుతూ ప్రభుత్వ ఉద్యోగులు, ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారానికి ప్రభుత్వం తక్షణ చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. పీఆర్సీ నివేదికను తెప్పించి 51 శాతం ఫిట్‌మెంట్ ప్రకటించాలని, పెండింగ్‌లో ఉన్న డీఏలను విడుదల చేయాలని, పెండింగ్ బిల్లులను చెల్లించాలని కోరారు. అలాగే సీపీఎస్‌ను రద్దు చేసి ఓపీఎస్ అమలు చేయాలని, 2003 డీఎస్సీ ఉపాధ్యాయులకు పాత పెన్షన్ విధానం వర్తింపజేయాలని, ప్రమోషన్లు --బదిలీలకు షెడ్యూల్ ప్రకటించాలని, ప్రభుత్వ పాఠశాలల్లో మౌలిక వసతులు కల్పించాలని తదితర డిమాండ్లను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లనున్నట్లు తెలిపారు.

## బీజేవైఎం రంగారెడ్డి రూరల్ జిల్లా పగ్గాలు బుర్ర అభినయ్ గౌడ్‌కు

### - యువతలో కొత్త ఉత్సాహం... పార్టీ బలోపేతమే లక్ష్యంగా ముందుకు

రాజేంద్రనగర్, జులై 20 ( వార్త వేదిక సూర్య ) :

భారతీయ జనతా యువ మోర్చా (బీజేవైఎం) రంగారెడ్డి రూరల్ జిల్లా అధ్యక్షుడిగా బుర్ర అభినయ్ గౌడ్ నియమితులయ్యారు. ఈ సందర్భంగా ఆయనకు పలువురు నాయకులు, కార్యకర్తలు హృదయపూర్వక శుభాకాంక్షలు తెలిపారు. యువతను సంఘటితం చేస్తూ, పార్టీ బలోపేతానికి అభినయ్ గౌడ్ తన నాయకత్వంతో కృషి చేయాలని ఆకాంక్షించారు. ఆయన ఆధ్వర్యంలో బీజేవైఎం మరింత బలంగా ముందుకు సాగాలని కోరుతూ శుభాభినందనలు తెలిపారు.

## గండిపేట్ డివిజన్ కాంగ్రెస్ అధ్యక్షుడిగా మన్నే నరేందర్ ముదిరాజ్

### - పార్టీ బలోపేతానికి అంకితభావంతో పనిచేస్తా

రాజేంద్రనగర్, జులై 20 ( వార్త వేదిక సూర్య ) :



గండిపేట్ డివిజన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడిగా తనను గుర్తించి బాధ్యతలు అప్పగించినందుకు తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్, రంగారెడ్డి జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులకు మన్నే నరేందర్ ముదిరాజ్ హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు. తనపై నమ్మకం ఉంచి ఈ గౌరవప్రదమైన బాధ్యతను అప్పగించిన పార్టీ అధిష్ఠానానికి ఎల్లప్పుడూ రుణపడి ఉంటానని పేర్కొన్నారు. ఈ పదవితో తనపై మరింత బాధ్యత పెరిగిందని, కాంగ్రెస్ పార్టీ బలోపేతం కోసం, పార్టీ సిద్ధాంతాల పరిరక్షణకు, ప్రజా సంక్షేమ కార్యక్రమాల కోసం నిబద్ధతతో పనిచేస్తానని తెలిపారు. తన నియామకంపై అభినందనలు తెలిపిన పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు, శ్రేయోభిలాషులందరికీ ఆయన కృతజ్ఞతలు తెలియజేశారు.

## ప్రమాద బాధిత కుటుంబానికి ఆర్థిక చేయూత

### పెండ్యాలలో ప్రజాప్రతినిధుల పరామర్శ..
### వైద్య ఖర్చుల కోసం రూ.10 వేల సహాయం

మహేశ్వరం, జూలై 20: వార్త వేదిక సూర్య



మహేశ్వరం మండలం పెండ్యాల్ గ్రామంలో ఇటీవల రోడ్డు ప్రమాదంలో తీవ్రంగా గాయపడి చికిత్స పొందుతూ మంచానికే పరిమితమైన బాధిత కుటుంబానికి పెండ్యాల గ్రామ ప్రజాప్రతినిధులు అండగా నిలిచారు. గ్రామానికి చెందిన మంత్రి సువర్ణ భర్త, దివంగత మంత్రి యాదయ్య కుమారుడు బన్నీ ఇటీవల జరిగిన ప్రమాదంలో తీవ్రంగా గాయపడగా, కాలు విరగడంతో పాటు ఆరోగ్య పరిస్థితి విషమంగా ఉండటంతో ప్రస్తుతం ఇంటి వద్దే చికిత్స పొందుతున్నట్లు కుటుంబ సభ్యులు తెలిపారు. విషయం తెలుసుకున్న గ్రామ ప్రజాప్రతినిధులు బాధితుడి నివాసానికి వెళ్లి కుటుంబ సభ్యులను పరామర్శించారు. ప్రమాదం కారణంగా కుటుంబం ఎదుర్కొంటున్న ఇబ్బందులను అడిగి తెలుసుకుని, చికిత్సకు అవసరమైన సహాయ సహకారాలు అందించాలని భరోసా కల్పించారు. వైద్య ఖర్చులకు కొంత మేర ఉపశమనం కలిగించే ఉద్దేశంతో రూ.10 వేల ఆర్థిక సహాయాన్ని అందజేశారు. ఈ సందర్భంగా మాట్లాడిన ప్రజాప్రతినిధులు, ఆపదలో ఉన్న కుటుంబాలకు సమాజం అండగా నిలవడం ప్రతి ఒక్కరి సామాజిక బాధ్యత అని పేర్కొన్నారు. గ్రామంలో ఎవరికైనా ఇలాంటి క్లిష్ట పరిస్థితులు ఎదురైతే వారికి తోడుగా నిలిచేందుకు ప్రజాప్రతినిధులు, గ్రామస్థులు ఎప్పుడూ ముందుంటారని తెలిపారు. బాధితుడు త్వరగా కోలుకుని సాధారణ జీవితంలోకి రావాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ జైతరం జగన్మోహన్ రెడ్డి, ఉపసర్పంచ్ మంత్రి అనసూయ--అంజయ్య, మాజీ సర్పంచ్ మంత్రి రాజయ్య, వార్డు సభ్యుడు మంత్రి నరసింహ, కాంగ్రెస్ సీనియర్ నాయకుడు మంత్రి బాలరాజు, మంత్రి శ్రీనివాస్, ఎ. దేవేందర్, బి. రామచంద్రయ్య తదితరులు పాల్గొని బాధిత కుటుంబాన్ని పరామర్శించారు. గ్రామస్థులు కూడా బాధిత కుటుంబానికి అవసరమైన సహాయ సహకారాలు అందించాలని, మానవత్వంతో ముందుకు రావాలని పిలుపునిచ్చారు.

## జలసిరితో భూగర్భ జలాల పరిరక్షణకు కసరత్తు

### పెండ్యాలలో ఇంకుడు గుంతల నిర్మాణానికి స్థలాల పరిశీలన..
### వర్షపు నీటి సంరక్షణకు ప్రభుత్వ చర్యలు

మహేశ్వరం, జూలై 20: వార్త వేదిక సూర్య



తెలంగాణ ప్రభుత్వం ఎల్‌నినో ప్రభావం వల్ల ఎదురవుతున్న వర్షాభావ పరిస్థితులను, నీటి ఎద్దడిని ఎదుర్కొనేందుకు భారీ స్థాయిలో 'జలసిరి' కార్యక్రమాన్ని ఇదే నెల జులై 18న అధికారికంగా ప్రారంభించింది. ప్రతి వర్షపు బొట్టును ఒడిసిపట్టి, భూగర్భ జలాలను పెంపొందించడమే ఈ కార్యక్రమం యొక్క ముఖ్య ఉద్దేశ్యం. గ్రామీణ ప్రాంతాల్లో భూగర్భ జలాల మట్టాన్ని పెంపొందించడం, వర్షపు నీటిని సద్వినియోగం చేయడం, భవిష్యత్‌లో నీటి కొరతను నివారించడం లక్ష్యంగా తెలంగాణ ప్రభుత్వం అమలు చేస్తున్న 'జలసిరి' కార్యక్రమం క్షేత్రస్థాయిలో అమలుకు అడుగులు వేస్తోంది. ఈ కార్యక్రమంలో భాగంగా రంగారెడ్డి జిల్లా మహేశ్వరం మండలం పెండ్యాల గ్రామంలో వ్యక్తిగత, సామూహిక ఇంకుడు గుంతలు, బోర్‌వెల్ రీఛార్జ్ కుంటల నిర్మాణానికి అనువైన ప్రాంతాలను గుర్తించేందుకు అధికారులు, పంచాయతీ సిబ్బంది సంయుక్తంగా క్షేత్రస్థాయి పరిశీలనలు నిర్వహించారు. గ్రామాల్లో వర్షపు నీరు వృథా కాకుండా భూమిలోకి ఇంకేలా చర్యలు చేపట్టేందుకు ప్రభుత్వం ప్రత్యేక ప్రణాళికతో ముందుకు సాగుతోంది. ఇందులో భాగంగా పెండ్యాల గ్రామంలో గ్రామ పంచాయతీ ఆధ్వర్యంలో పలు ప్రాంతాలను సందర్శించి భౌగోళిక పరిస్థితులు, నీటి ప్రవాహ దిశ, నీరు నిల్వ ఉండే అవకాశాలు, నిర్మాణానికి అనుకూలమైన ప్రదేశాలను అధికారులు పరిశీలించారు. అనంతరం గుర్తించిన ప్రాంతాల్లో దశలవారీగా ఇంకుడు గుంతల నిర్మాణ పనులు చేపట్టేందుకు చర్యలు ప్రారంభించారు. ఈ సందర్భంగా అధికారులు మాట్లాడుతూ, జలసిరి కార్యక్రమం ద్వారా వర్షపు నీటిని భూమిలోకి ఇంకించడం వల్ల భూగర్భ జలాల మట్టం పెరగడంతో పాటు బోర్‌వెల్‌లలో నీటి లభ్యత మెరుగుపడుతుందని తెలిపారు. గ్రామీణ ప్రాంతాల్లో భవిష్యత్ నీటి అవసరాలను దృష్టిలో పెట్టుకుని ఈ కార్యక్రమాన్ని ప్రభుత్వం ప్రాధాన్యతతో అమలు చేస్తోందన్నారు. ప్రభుత్వ మార్గదర్శకాల ప్రకారం వ్యక్తిగత ఇంకుడు గుంతల నిర్మాణానికి రూ.6,600, సామూహిక ఇంకుడు గుంతలకు రూ.7,500, బోర్‌వెల్ రీఛార్జ్ కుంటల నిర్మాణానికి రూ.25,000 వరకు ఆర్థిక సహాయం అందించనున్నట్లు అధికారులు వెల్లడించారు. అర్హులైన లబ్ధిదారులు ఈ అవకాశాన్ని వినియోగించుకుని తమ ఇళ్ల వద్ద, వ్యవసాయ భూముల్లో ఇంకుడు గుంతలు నిర్మించుకోవాలని సూచించారు.

పరిశీలన కార్యక్రమంలో పాల్గొన్న గ్రామ సర్పంచ్ జైత్వేరం జగన్మోహన్ రెడ్డి మాట్లాడుతూ, వర్షపు నీటిని సక్రమంగా భూమిలోకి ఇంకించడం ద్వారా భూగర్భ జలాల నిల్వ పెరుగుతుందని, ప్రతి కుటుంబం నీటి సంరక్షణలో భాగస్వామ్యం కావాల్సిన అవసరం ఉందన్నారు. ప్రభుత్వం అందిస్తున్న ఆర్థిక సహాయాన్ని సద్వినియోగం చేసుకుని అర్హులైన ప్రతి ఒక్కరూ ఇంకుడు గుంతలు నిర్మించుకోవాలని పిలుపునిచ్చారు.

భూగర్భ జలాల పరిరక్షణలో ప్రజల భాగస్వామ్యం అత్యంత కీలకమని అధికారులు పేర్కొన్నారు. గ్రామస్థుల్లో అవగాహన పెంపొందించడంతో పాటు క్షేత్రస్థాయిలో సమగ్ర ప్రణాళికతో జలసిరి కార్యక్రమాన్ని అమలు చేస్తే గ్రామాల్లో నీటి వనరులు మెరుగుపడటంతో పాటు భవిష్యత్ తరాలకు నీటి భద్రత కల్పించవచ్చని అభిప్రాయపడ్డారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ సిబ్బంది, సంబంధిత శాఖ అధికారులు, గ్రామ నాయకులు పాల్గొన్నారు.

## గ్యాస్ సరఫరాలో అక్రమాల ఆరోపణలు.. అధికారుల జోక్యం కోరిన వినియోగదారులు

### - ఓటీపీ తీసుకుని సిలిండర్లు ప్రైవేట్‌గా విక్రయి స్తున్నారని ప్రియాంక గ్యాస్ ఏజెన్సీ సిబ్బందిపై ఫిర్యాదు

రాజేంద్రనగర్, జులై 20 ( వార్త వేదిక సూర్య ) :

గ్యాస్ సిలిండర్ల సరఫరాలో అక్రమాలు జరుగుతున్నాయంటూ శంషాబాద్ ప్రియాంక గ్యాస్ ఏజెన్సీపై వినియోగదారులు ఆరోపణలు చేశారు. ఏజెన్సీకి చెందిన ఆటో ద్వారా సిలిండర్లు సరఫరా చేసే సిబ్బంది వంశీ, కుమార్‌లు వినియోగదారుల నుంచి ప్రతి నెలా ఓటీపీ తీసుకుని, సిలిండర్లను ప్రైవేట్‌గా విక్రయి స్తున్నారని మధుభన్ కాలనీకి చెందిన వెంకటేశ్వర్ రావు ఆరోపించారు. గ్యాస్ డెలివరీ సమయంలో మీ సిలిండర్ అయిపోయిన వెంటనే ఇస్తాం అంటూ ముందుగానే ఓటీపీ తీసు కుంటున్నారని, అయితే అవసరమైన సమయంలో సిలిండర్ కోసం అడిగితే ఆలస్యం చేస్తూ ఇబ్బందులకు గురి చేస్తున్నారని ఆయన పేర్కొన్నారు. వినియోగదారులకు అందాల్సిన గ్యాస్ సిలిండర్లు పక్కదారి పడుతున్నాయనే అనుమానాలు వ్యక్తమవుతున్నాయని, దీనిపై సంబంధిత అధికారులు వెంటనే స్పందించి విచారణ చేపట్టాలని వెంకటేశ్వర్ రావు కోరారు. గ్యాస్ సరఫరా విధానాన్ని పరిశీలించి, వినియోగదారులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా చర్యలు తీసుకోవాలని ఆయన విజ్ఞప్తి చేశారు.

## ప్రభుత్వ పాఠశాలలో నులిపురుగుల నివారణ కార్యక్రమం

### విద్యార్థులకు అల్బెండాజోల్ మాత్రల పంపిణీ.. పాఠశాల సమస్యలపై సర్పంచ్ బక్కని లక్ష్మమ్మ ఆరా

మహేశ్వరం, జూలై 20 వార్త వేదిక సూర్య:




రంగారెడ్డి జిల్లా మహేశ్వరం మండలం కల్వకోల్ గ్రామ ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలో సోమవారం జాతీయ నులిపురుగుల నిర్మూలన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భాగంగా గ్రామ సర్పంచ్ బక్కని లక్ష్మమ్మ, ఆశా వర్కర్ మమతతో కలిసి ఒక సంవత్సరం నుంచి 19 సంవత్సరాల వయస్సు గల చిన్నారులు, విద్యార్థులకు అల్బెండాజోల్ (నులిపురుగుల నివారణ) మాత్రలను అందజేశారు. ఈ సందర్భంగా విద్యార్థుల ఆరోగ్య పరిరక్షణలో భాగంగా ప్రభుత్వం చేపడుతున్న నులిపురుగుల నిర్మూలన కార్యక్రమం ప్రాముఖ్యతను వివరించారు. చిన్నారుల్లో నులిపురుగుల సమస్యను నివారించడం ద్వారా పోషకాహార లోపం తగ్గడంతో పాటు శారీరక, మానసిక ఎదుగుదలకు దోహదపడుతుందని పేర్కొన్నారు. అర్హులైన ప్రతి చిన్నారికి తప్పనిసరిగా ఈ మాత్రలు అందేలా చర్యలు తీసుకోవాలని సంబంధిత సిబ్బందికి సూచించారు. మాత్రల పంపిణీ అనంతరం సర్పంచ్ పాఠశాల ఆవరణను పరిశీలించి విద్యార్థులతో ముచ్చటించారు. బోధన, మౌలిక వసతులు, పాఠశాలలో ఎదురవుతున్న ఇబ్బందులపై వారి అభిప్రాయాలను అడిగి తెలుసుకున్నారు. విద్యార్థుల సంఖ్య తక్కువగా ఉండటంపై స్పందిస్తూ ప్రభుత్వ పాఠశాలల్లో చేరికలు పెరిగేలా ఉపాధ్యాయులు, గ్రామ స్థాయి సిబ్బంది సమన్వయంతో కృషి చేయాల్సిన అవసరం ఉందన్నారు. పాఠశాలలో బాత్రూమ్‌ల నిర్వహణ, తాగునీటి సౌకర్యం, వంటగది నిర్వహణకు సంబంధించిన సమస్యలను ఉపాధ్యాయులు సర్పంచ్ దృష్టికి తీసుకురాగా, వాటిని సంబంధిత శాఖ అధికారులతో చర్చించి పరిష్కారానికి చర్యలు తీసుకుంటామని ఆమె తెలిపారు. విద్యార్థులకు అవసరమైన మౌలిక సదుపాయాలు కల్పించేందుకు గ్రామపంచాయతీ తరఫున కూడా అవసరమైన సహకారం అందిస్తామని పేర్కొన్నారు. అనంతరం పాఠశాలలో అందిస్తున్న మధ్యాహ్న భోజనాన్ని సర్పంచ్ స్వయంగా పరిశీలించారు. ఆహార నాణ్యత, పరిశుభ్రత, వడ్డించే విధానంపై ఆరా తీసి విద్యార్థులతో కలిసి భోజనం చేశారు. ప్రభుత్వ పాఠశాలల్లో అందించే సదుపాయాలు నాణ్యంగా ఉండేలా నిరంతర పర్యవేక్షణ అవసరమని ఈ సందర్భంగా సూచించారు. ఈ కార్యక్రమంలో విలేజ్ సెక్రటరీ వేణు, ఆశా వర్కర్ మమత, పాఠశాల ఉపాధ్యాయులు, ఆయమ్మలు, గ్రామ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## గగన్‌పహాడ్ చెరువుల పరిరక్షణకు హైడ్రా కమిషనర్‌కు వినతి

### - ఆక్రమణలు, అక్రమ నిర్మాణాలపై తక్షణ చర్యలు తీసుకోవాలని కోరిన శీలం తిరుపతి రెడ్డి

రాజేంద్రనగర్, జులై 20 ( వార్త వేదిక సూర్య ) :



గగన్‌పహాడ్ పరిధిలోని చెరువుల పరిరక్షణ కోసం శీలం తిరుపతి రెడ్డి హైడ్రా కమిషనర్ ఏ.వి. రంగనాథ్‌ను కలిసి వినతిపత్రం సమర్పించారు.

గగన్‌పహాడ్ ప్రెస్టీజ్ ప్రాంతంలోని పెద్ద చెరువు (98.50 ఎకరాలు), మామిడికుంట చెరువు (19.50 ఎకరాలు), అప్ప చెరువు (40 ఎకరాలు), బ్రాహ్మణ చెరువుల్లో జరుగుతున్న ఆక్రమణలు, అక్రమ నిర్మాణాలపై వెంటనే చర్యలు తీసుకోవాలని కోరారు. ఈ సందర్భంగా శీలం తిరుపతి రెడ్డి మాట్లాడుతూ.. చెరువులు ప్రజల ఆస్తి అని, వాటి పరిరక్షణకు అధికారులు ప్రత్యేక దృష్టి సారించాలని కోరారు. గతంలో 25జులై 26న ఫిర్యాదు నం.2579 ద్వారా సమస్యను హైడ్రా దృష్టికి తీసు కువచ్చినప్పటికీ ఇప్పటివరకు పూర్తిస్థాయి చర్యలు చేపట్టకపోవడంపై ఆందోళన వ్యక్తం చేశారు. సంబంధిత అధికారులు వెంటనే క్షేత్రస్థాయి పరిశీలన నిర్వహించి చెరువుల హద్దులను గుర్తించి, ఆక్రమణలు, అక్రమ నిర్మాణాలను తొలగించి జల వనరులను కాపాడేలా చర్యలు చేపట్టాలని విజ్ఞప్తి చేశారు. వినతిపత్రాన్ని స్వీకరించిన హైడ్రా కమిషనర్ ఏ.వి. రంగనాథ్ స్పందిస్తూ.. గగన్‌పహాడ్ చెరువుల అంశంపై పరిశీలన జరిపి తక్షణ చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు.

www.vaarthavedhikasurya.com
వార్త వేదిక సూర్య తెలుగు దినపత్రిక
VAARTHA VEDHIKA SURYA - TELUGU DAILY
సంపుటి : 2
సంచిక : 62
మంగళవారం
21, జులై 2026

# సైబర్ నేరాలపై అవగాహన

**గట్టుప్పల. జులై20.వార్త వేదిక సూర్య:**
గట్టుప్పల్ పరిధిలోని దాన్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో సైబర్ క్రైమ్ అవగాహన సదస్సు నిర్వహించారు. ముఖ్య అతిథిగా సీఎఫ్ఎల్ కో ఆర్డినేటర్ ప్రభాకర్ హాజరై ప్రజలకు సైబర్ నేరాలపై అవగాహన కల్పించారు. ఆన్లైన్ మోసాలను ఎలా గుర్తించాలో వాటి నుంచి ఎలా రక్షించుకోవాలో యువకులకు వివరించారు. ఎట్టి పరిస్థితుల్లోనూ ఓటీపీలను ఇతరులతో పంచుకోవద్దని, గుర్తు తెలియని వ్యక్తులకు ఆధార్ కార్డు, పాన్ కార్డు, ఓటర్ ఐడీ వంటి వ్యక్తిగత వివరాలను ఇవ్వకూడదని సూచించారు. అనంతరం ప్రధాన మంత్రి జీవన్ జ్యోతి బీమా యోజన, ప్రధాన మంత్రి సురక్షా బీమా యోజన బీమా పథకాలపై అవగాహన కల్పించి, అర్హులైన లబ్ధిదారులతో ఆయా బీమా పథకాల్లో నమోదు ఇన్సూరెన్స్ ప్రక్రియ నిర్వహించారు. కార్యక్రమంలో అసోసియేట్ కే శ్రీనివాస్ పాల్గొన్నారు.

# ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో దేవరకొండలో రాస్తారో

**దేవరకొండ జూలై 20 (వార్తా వేదిక సూర్య ):-**






ఎస్ఎఫ్ఐ దేవరకొండ డివిజన్ కమిటీ సమావేశం నిర్వహించిన అనంతరం కేంద్ర విద్యాశాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ రాజీనామా చేయాలని ఢిల్లీలో నిరవధిక నిరాహార దీక్ష చేస్తున్న వారికి మద్దతుగా- ఎన్ టి ఏ ను రద్దు చేయాలని డిమాండ్ చేస్తూ దేవరకొండ పట్టణ కేంద్రంలో ర్యాలీ నిర్వహించి అనంతరం జాతీయ రహదారిపై నిరసన కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్షులు ఆకారం నరేష్,డివిజన్ కార్యదర్శి బుడిగ వెంకటేష్,వినోద్ జయరాం,సుధాకర్,పరమేష్ మహేష్, సాయిరాం, జోసెఫ్,మణికంత,శివ, సతీష్,రవి, ప్రవీణ్, రాకేష్ తదితరులు కార్యక్రమంలో పాల్గొన్నారు

# చిన్నంబావి: ఉపాధ్యాయులకు నైపుణ్య శిక్షణ

**కొల్లాపూర్ జులై 20 ( వార్తా వేదిక సూర్య ) :**
చిన్నంబావి మండల కేంద్రంలో సెకండరీ గ్రేడ్ ఉపాధ్యాయులకు మూడు రోజుల సమగ్ర శిక్షణ కార్యక్రమం ప్రారంభమైంది. కోర్సు డైరెక్టర్ పీష్వా రాజేందర్ రావు కార్య క్రమాన్ని ప్రారంభించారు. ఉపాధ్యాయుల బోధనా నైపుణ్యాలు పెంపొందించి, విద్యార్థుల అభ్యసన ఫలితాలు మెరుగుపరచడమే లక్ష్యమని తెలిపారు. విషయ నిపుణులు అనుకలి శివరాముడు, శివశంకర్, రమేశ్ బాబు, కరుణాకర్, అనిత, రేణుక శిక్షణ ఇచ్చారు.

# ప్రజల విశ్వాసాన్ని నిలబెట్టుకునేది

**కొల్లాపూర్ జులై 20 ( వార్తా వేదిక సూర్య ) :**
ప్రజాస్వామ్యంలో జర్నలిస్టులు ప్రజాహితం కోసం నిష్పక్షపాతంగా వార్త కథనాలు రాసి ప్రజలకు ప్రేరణగా ప్రజల విశ్వాసాన్ని నిలబెట్టుకునేదే జర్నలిజం రాష్ట్ర క్రీడా సంస్థ ఛైర్మన్ శివసేనారెడ్డి అన్నారు. ఆదివారం నాంపల్లిలోనీ తెలంగాణ మీడియా అకాడమీ ఆడిటోరియంలో నిర్వహించిన రెండు రోజుల జర్నలిస్టుల శిక్షణ శిబిరాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో అకాడమీ ఛైర్మన్ శ్రీనివాస్ రెడ్డి, మధు గౌడ్ తదితరులు ఉన్నారు.

# పెబ్బేరులో బాలికలకు హెచ్పీవీ వ్యాక్సిన్

**కొల్లాపూర్ జులై 20 ( వార్తా వేదిక సూర్య ) :**
పెబ్బేరు ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో సోమవారం గర్భాశయ ముఖద్వార క్యాన్సర్ నివారణకు హెచ్పీవీ వ్యాక్సిన్ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా 14 నుంచి 15 ఏళ్లలోపు బాలికలకు వ్యాక్సిన్ అందించారు. హెచ్పీవీ వ్యాక్సిన్ సర్వైకల్ క్యా న్సర్‌నివారణలో అత్యంత ప్రభావవంతమైనదని సిబ్బంది తెలిపారు.

# మహబూబ్‌నగర్‌లో "గో గ్రీన్ - క్లే గణేశ్" ప్రచారానికి పోలీసుల సహకారం..

**మహబూబ్‌నగర్, జూలై 20 (వార్తా వేదిక సూర్య):**
గణేష్ చతుర్థి సందర్భంగా జిల్లాలో చేపట్టనున్న లి"గో గ్రీన్ – – క్లే గణేశ్"లి అవగాహన కార్యక్రమానికి జిల్లా పోలీసు శాఖ పూర్తి సహకారం అందిస్తుందని జిల్లా ఎస్పీ శ్రీమతి జానకి తెలిపారు.

డీసీసీ అధ్యక్షులు ఎ. సంజీవ్ ముదిరాజ్ ఆధ్వర్యంలోని ప్రతినిధి బృందం సోమవారం ఎస్పీని కలిసి కార్యక్రమానికి సహకారం కోరగా, పర్యావరణ పరిరక్షణ ప్రతి ఒక్కరి బాధ్యత అని ఎస్పీ పేర్కొన్నారు. పీవోపీ విగ్రహాల స్థానంలో మట్టి గణేశ్ విగ్రహాలను ప్రతిష్ఠించి కాలుష్య రహిత గణేష్ ఉత్సవాలు నిర్వహించాలని ప్రజలకు పిలుపునిచ్చారు.

డీసీసీ అధ్యక్షులు సంజీవ్ ముదిరాజ్ మాట్లాడుతూ, యువతలో పర్యావరణ చైతన్యం పెంపొందించేందుకు జిల్లా వ్యాప్తంగా పాఠశాలలు, కళాశాలలు, ప్రభుత్వ కార్యాలయాలు, గ్రామాల్లో అవగాహన కార్యక్రమాలు నిర్వహించనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో డీఎస్పీలు, సీఐలు, ప్రజాప్రతినిధులు, పర్యావరణ కార్యకర్తలు పాల్గొన్నారు.

# ప్రతి ఓటరును ప్రత్యక్షంగా కలవండి: ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి..

**మహబూబ్‌నగర్ బ్యూరో, జూలై 20 (వార్త వేదిక సూర్య ):**
ప్రతి డివిజన్‌లోని ఓటరును వారి ఇంటికే వెళ్లి కలుసుకుని "సర్" ఫారాలను నింపడంలో సహకరించడంతో పాటు వారి సమస్యలను తెలుసుకోవాలని ప్రభుత్వ విప్, మహబూబ్‌నగర్ ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి కార్పొరేటర్లు, డివిజన్ ఇన్‌చార్జీలకు సూచించారు. సోమవారం ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ, "సర్" ప్రక్రియలో కొందరు ఓటర్లు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని, వారికి అందుబాటులో ఉండి అవసరమైన సహాయం అందించాలని అన్నారు. ఓటర్ల ఇళ్లకు వెళ్లిన సమయంలో ఆయా డివిజన్లలో ఉన్న స్థానిక సమస్యలను కూడా గుర్తించి, వాటిని నమోదు చేసి తన దృష్టికి తీసుకురావాలని ఆదేశించారు.

# భవన నిర్మాణ కార్మికుల సమస్యలు పరిష్కరించాలి

## కలెక్టరేట్ ఎదుట సీఐటీయూ ధర్నా..

**మహబూబ్‌నగర్ బ్యూరో, జూలై 20 (వార్తా వేదిక సూర్య):**
భవన నిర్మాణ కార్మికుల సమస్యలను వెంటనే పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ తెలంగాణ భవన నిర్మాణ కార్మిక సంఘం జిల్లా కమిటీ ఆధ్వర్యంలో సోమవారం జిల్లా కలెక్టరేట్ కార్యాలయం ఎదుట ధర్నా నిర్వహించారు. అనంతరం జిల్లా కలెక్టర్ ఏవోకు వినతిపత్రం సమర్పించారు.



ఈ సందర్భంగా సీఐటీయూ రాష్ట్ర నాయకుడు కిల్లె గోపాల్, జిల్లా కార్యదర్శి నల్లవెల్లి కురుమూర్తి, భవన నిర్మాణ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షుడు గోనెల రాములు, జిల్లా కార్యదర్శి వరదగాలన్న తదితరులు మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం కార్మిక చట్టాలను నాలుగు లేబర్ కోడ్లుగా మార్చడం వల్ల కార్మికుల హక్కులు దెబ్బతింటున్నాయని విమర్శించారు. కార్మికుల సంక్షేమ పథకాలు బలహీనపడటంతో పాటు సంఘాలు ఏర్పాటు చేసుకునే హక్కు, సమ్మె చేసే హక్కుపై కూడా ప్రభావం పడుతోందని ఆందోళన వ్యక్తం చేశారు.

రాష్ట్రంలో 2009లో వెల్ఫేర్ బోర్డు ఏర్పడినప్పటి నుంచి 2026 వరకు 28.50 లక్షల మంది కార్మికులు నమోదు చేసుకోగా, ప్రస్తుతం కేవలం 15.50 లక్షల మంది మాత్రమే రెన్యువల్ చేసుకున్నారని తెలిపారు. సుమారు 13 లక్షల మంది కార్మికుల లేబర్ కార్డులు పునరుద్ధరణ కాకపోవడంతో వారికి సంక్షేమ పథకాలు అందడం లేదని పేర్కొన్నారు. సీఎస్‌సీ హెల్త్ టెస్ట్ పేరుతో ఒక్కో కార్మికుడి నుంచి రూ.3,256 వసూలు చేయడం అన్యాయమని, ఈ పరీక్షల వల్ల ఎలాంటి ప్రయోజనం లేదని ఆరోపించారు.

రాష్ట్ర వెల్ఫేర్ బోర్డు అడ్వైజరీ కమిటీలో కార్మిక సంఘాల ప్రతినిధులకు స్థానం కల్పించాలని, పెండింగ్‌లో ఉన్న కార్మికుల క్లెయిమ్‌లను వెంటనే పరిష్కరించాలని డిమాండ్ చేశారు. తాపీ మేస్త్రీలు, కూలీలు, మట్టి కార్మికులు, ప్లంబర్లు, ఎలక్ట్రిషియన్లు, సెంట్రింగ్, రాడ్ బైండింగ్, పెయింటర్లు తదితర అన్ని వర్గాల నిర్మాణ కార్మికులు ఐక్యంగా పోరాడి తమ హక్కులను సాధించుకోవాలని పిలుపునిచ్చారు.

కలెక్టర్ ఏవోతో జరిగిన చర్చలో డీసీఎల్‌తో సంయుక్త సమావేశం ఏర్పాటు చేసి, రెండేళ్లకోసారి సమీక్ష సమావేశాలు నిర్వహించాలని నాయకులు కోరారు. దీనిపై కలెక్టర్ అనుమతితో డీసీఎల్‌తో సమావేశం ఏర్పాటు చేయడానికి చర్యలు తీసుకుంటామని ఏవో హామీ ఇచ్చారు.

ఈ కార్యక్రమంలో సీఐటీయూ జిల్లా ఉపాధ్యక్షులు వి. కురుమూర్తి, వేణుగోపాల్, రాజ్‌కుమార్, తిరుమలయ్య, చంద్రకాంత్, భవన నిర్మాణ కార్మిక సంఘం నాయకులు పడాల వెంకటయ్య, ఎర్ర వెంకటయ్య, దామాయిపల్లి వెంకటయ్య, నవాబ్‌పేట్ శ్రీను, కేశవులు, కాపుగిరి యాదయ్య, చిన్న నరసింహులు, రఘు, బుచ్చిబాబు, జూలపల్లి కేశవులు, కందూరు నాగయ్య తదితరులు పాల్గొన్నారు.

# ఎల్‌నినో ప్రభావం తగ్గించేందుకు ముందస్తు కార్యాచరణ అవసరం




## మంత్రి దామోదర రాజనర్సింహ....

**మహబూబ్‌నగర్బ్యూరో, జూలై 20 (వార్తా వేదిక సూర్య):**
మహబూబ్‌నగర్ జిల్లా కలెక్టరేట్‌లో జిల్లా ఇన్‌చార్జ్ మంత్రి దామోదర రాజనర్సింహ, రాష్ట్ర ప్రణాళికా సంఘం ఉపాధ్యక్షుడు డా. జి. చిన్నారెడ్డి, జిల్లా కలెక్టర్ అధ్యక్షతన ఎల్‌నినో పరిస్థితులు, సీజనల్ కండిషన్స్, వివిధ అభివృద్ధి కార్యక్రమాలపై సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో దేవరకద్ర ఎమ్మెల్యే జి. మధుసూదన్ రెడ్డి (జీఎంఆర్), జిల్లా ఎమ్మెల్యేలు, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

ఈ సందర్భంగా మంత్రి దామోదర రాజనర్సింహ మాట్లాడుతూ, వాతావరణ పరిస్థితులను ముందుగానే అంచనా వేసి ప్రతి శాఖ సమన్వయంతో ప్రణాళికాబద్ధంగా పనిచేస్తేనే ఎల్‌నినో ప్రభావాన్ని సమర్థవంతంగా ఎదుర్కోవచ్చని తెలిపారు. ప్రజలకు ఇబ్బందులు కలగకుండా ముందస్తు చర్యలు చేపట్టాలని అధికారులకు సూచించారు.

ప్రణాళికా సంఘం ఉపాధ్యక్షుడు, ఎల్‌నినో ఎక్స్‌పర్ట్ కమిటీ ఛైర్మన్ డా. జి. చిన్నారెడ్డి మాట్లాడుతూ, ఎల్‌నినో ప్రభావంతో గ్రామీణ ప్రాంతాల్లో వ్యవసాయ పనులు తగ్గి ఉపాధి అవకాశాలు దెబ్బతినే పరిస్థితులు ఏర్పడే అవకాశం ఉందన్నారు. ఉపాధి హామీ పథకం కింద పెద్ద ఎత్తున పనులు చేపట్టి, అవసరమైతే సాధారణ పరిస్థితుల కంటే ఎక్కువ రోజులు ఉపాధి కల్పించేలా కార్యాచరణ రూపొందించాలని అధికారులను ఆదేశించారు.

దేవరకద్ర ఎమ్మెల్యే జి. మధుసూదన్ రెడ్డి మాట్లాడుతూ, ఎల్‌నినో పరిస్థితులపై రైతులకు విస్తృత అవగాహన కల్పించాలని వ్యవసాయ శాఖ అధికారులకు సూచించారు. ఆరుతడి, ప్రత్యామ్నాయ పంటల సాగు వైపు రైతులను ప్రోత్సహించాలని, భూత్పూర్ మండలంలోని షేర్‌పల్లి గ్రామంలో రైతులు ఇప్పటికే అప్రమత్తమై హార్టికల్చర్ పంటల సాగు చేపట్టడం అభినందనీయమని పేర్కొన్నారు.

వ్యవసాయ, ఉద్యానవన శాఖ అధికారులు సమన్వయంతో పనిచేస్తూ రైతులను ప్రత్యామ్నాయ పంటల సాగు వైపు మళ్లించాలని, భూగర్భ జలాలపై రూపొందించే నివేదికలను కలెక్టరేట్‌కే పరిమితం చేయకుండా మండల, గ్రామ స్థాయిలో రైతులకు అందుబాటులో ఉంచి అవగాహన కల్పించాలని ఎమ్మెల్యే జీఎంఆర్ అధికారులను కోరారు.

# 1-19 ఏళ్ల వారికి ఆల్బెండజోల్ మాత్రలు పంపిణీ

**నులిపురుగుల నిర్మూలనకు ముందడుగు..**
**మండలవ్యాప్తంగా ప్రత్యేక కార్యక్రమం..**
**ప్రభుత్వ పాఠశాలలు, అంగన్‌వాడీల్లో**
**నులిపురుగుల నివారణ కార్యక్రమం...**
**ఆరోగ్య రక్షణకు ఆల్బెండజోల్ మాత్రల పంపిణీ..**

**నాగకర్నూల్ జూలై 20 (వార్త వేదిక సూర్య ):**
జాతీయ నులిపురుగుల నివారణ దినోత్సవం (నేషనల్ డెవర్మింగ్ డే ) సందర్భంగా సోమవారం మిడ్జిల్ మండల వ్యాప్తంగా ప్రభుత్వ పాఠశాలలు, జూనియర్ కళాశాలలు, అంగన్‌వాడీ కేంద్రాల్లో 1 నుంచి 19 సంవత్సరాల వయస్సు గల పిల్లలకు ఆల్బెండజోల్ మాత్రలను పంపిణీ చేశారు. ఆరోగ్య, వైద్య మరియు కుటుంబ సంక్షేమ శాఖ, విద్యాశాఖ, మహిళా మరియు శిశు అభివృద్ధి శాఖల సంయుక్త ఆధ్వర్యంలో ప్రభుత్వం జారీ చేసిన మార్గదర్శకాల మేరకు ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు. విద్యార్థుల్లో నులిపురుగుల నివారణతో పాటు ఆరోగ్య పరిరక్షణపై అవగాహన కల్పించారు. బోయినపల్లి గ్రామంలో నిర్వహించిన కార్యక్రమంలో వైద్యాధికారి డాక్టర్ మీర్జా, కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్ ఆయుబ్ ఖాన్, పల్లె దవాఖాన వైద్యురాలు డాక్టర్ అనుష, హెచ్‌ఈఓలు దేవయ్య,జంగయ్య, ఏఎన్ఎం తిరుపతమ్మ, ఆశా కార్యకర్తలు నాగమణి,రాజేశ్వరి, తిరుపతమ్మ తదితరులు పాల్గొన్నారు. మండల వ్యాప్తంగా వైద్య సిబ్బంది, ఉపాధ్యాయులు, అంగన్‌వాడీ టీచర్లు, ఆశా కార్యకర్తలు సమన్వయంతో కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించారు. పిల్లలు ఆల్బెండజోల్ మాత్రలను తప్పనిసరిగా తీసుకోవడం ద్వారా నులిపురుగుల సమస్య నుంచి రక్షణ పొందవచ్చని వైద్యాధికారులు సూచించారు.

# పంట మార్పిడితో నష్టాలను తగ్గించాలి

## మంత్రి దామోదర రాజనర్సింహ...
## సాగు, తాగునీటి సమస్యలు రాకుండా ముందస్తు చర్యలు తీసుకోవాలి:
## విప్ యెన్నం శ్రీనివాస్ రెడ్డి...

**మహబూబ్‌నగర్ బ్యూరో,జూలై 20 (వార్తా వేదిక సూర్య):**
మహబూబ్‌నగర్ నగరంలోని ఐడీఓసీ సమావేశ మందిరంలో పూర్వ మహబూబ్‌నగర్ జిల్లా సీజనల్ పరిస్థితులు, ఎల్‌నినో ప్రభావం, వివిధ అభివృద్ధి కార్యక్రమాలపై రాష్ట్ర వైద్య, ఆరోగ్య, కుటుంబ సంక్షేమ, సైన్స్ ు టెక్నాలజీ శాఖ మంత్రి దామోదర రాజనర్సింహ అధ్యక్షతన సోమవారం సమీక్ష సమావేశం నిర్వహించారు.





ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ ఎల్‌నినో ప్రభావంతో తెలంగాణ, ఆంధ్రప్రదేశ్‌తో పాటు దేశంలోని సుమారు 12 రాష్ట్రాల్లో వర్షాభావ పరిస్థితులు నెలకొన్నాయని తెలిపారు. రైతులు నష్టపోకుండా ప్రభుత్వం అన్ని చర్యలు చేపడుతోందని, ప్రస్తుత పరిస్థితులకు అనుగుణంగా పంట మార్పిడికి ప్రాధాన్యం ఇవ్వాలని సూచించారు. వర్షాధార పంటల స్థానంలో తక్కువ నీటితో సాగయ్యే ప్రత్యామ్నాయ పంటలను సాగు చేయాలని రైతులకు సూచించారు.

వ్యవసాయ శాఖ అధికారులు గ్రామస్థాయిలో రైతులకు అందుబాటులో ఉంటూ, ఏ పంటలు వేస్తే లాభదాయకమో వాటిపై అవగాహన కల్పించాలని మంత్రి ఆదేశించారు. మారుతున్న వాతావరణ పరిస్థితులకు అనుగుణంగా వ్యవసాయ పద్ధతుల్లో మార్పులు చేసుకుంటే దిగుబడులు పెరిగి రైతులు ఆర్థికంగా బలోపేతం అవుతారని పేర్కొన్నారు.

ప్రభుత్వ విప్, మహబూబ్‌నగర్ ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ జిల్లాలో సాగు, తాగునీటి సమస్యలు తలెత్తకుండా అధికారులు ముందస్తు ప్రణాళికతో పనిచేయాలని సూచించారు. ఉమ్మడి మహబూబ్‌నగర్ జిల్లాలో అధికశాతం ప్రజలు వ్యవసాయంపై ఆధారపడినందున రైతులకు ఎప్పటికప్పుడు సాంకేతిక సూచనలు అందించాలని అన్నారు. వ్యవసాయానికి అవసరమైన విద్యుత్‌ను నిరంతరాయంగా సరఫరా చేయడంతో పాటు అన్ని శాఖలు సమన్వయంతో పనిచేసి రైతులు, ప్రజల ప్రయోజనాలను కాపాడాలని కోరారు.

కురిసే ప్రతి వర్షపు చుక్కను ఒడిసిపట్టేలా నీటి సంరక్షణ చర్యలు చేపట్టాలని, వర్షాకాలంలో సీజనల్ వ్యాధులు ప్రబలకుండా ఆరోగ్య శాఖ అప్రమత్తంగా ఉండాలని అధికారులను ఆదేశించారు. అనంతరం లి"తెలంగాణ జల సిరి" గోడపత్రికనులి మంత్రి ఆవిష్కరించారు.

ఈ సమావేశంలో రాష్ట్ర ప్రణాళిక సంఘం వైస్ ఛైర్మన్ జి. చిన్నారెడ్డి, దేవరకద్ర ఎమ్మెల్యే జి. మధుసూదన్ రెడ్డి, జడ్చర్ల ఎమ్మెల్యే జె. అనిరుధ్ రెడ్డి, వనపర్తి ఎమ్మెల్యే తూడి మేఘా రెడ్డి, గద్వాల ఎమ్మెల్యే కృష్ణ మోహన్ రెడ్డి, నాగర్‌కర్నూల్ ఎమ్మెల్యే కూచుకుళ్ల రాజేష్ రెడ్డి, అచ్చంపేట ఎమ్మెల్యే డా. చిక్కుడు వంశీకృష్ణ, ఆలంపూర్ ఎమ్మెల్యే విజయుడు, షాద్‌నగర్ ఎమ్మెల్యే వి. శంకర్, కల్వకుర్తి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణ రెడ్డి, రాష్ట్ర ప్రణాళిక సంఘం, వివిధ కార్పొరేషన్ల ఛైర్మన్లు, జిల్లా ప్రత్యేక అధికారి షఫియుల్లా, పూర్వ మహబూబ్‌నగర్ జిల్లాల కలెక్టర్లు, వివిధ శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.



# మహబూబ్‌నగర్ నాగర్‌కర్నూల్



# బాధితులకు సత్వర న్యాయం జరిగేలా చర్యలు తీసుకోవాలి : జిల్లా ఎస్పీ డి.జానకి,

**మహబూబ్‌నగర్ బ్యూరో, జులై 20(వార్త వేదిక సూర్య ):**
జిల్లా పోలీసు కార్యాలయంలో సోమవారం నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో జిల్లా ఎస్పీ డి.జానకి, ప్రజల నుంచి వచ్చిన వినతులను నేరుగా స్వీకరించి, వారి సమస్యలను విని పరిశీలించారు. ఈ సందర్భంగా అర్జీదారులు తెలిపిన సమస్యలపై సంబంధిత పోలీసు అధికారులతో జిల్లా ఎస్పీ గారు ఫోన్‌లో మాట్లాడి, ప్రతి ఫిర్యాదును క్షేత్రస్థాయిలో సమగ్రంగా పరిశీలించి, చట్టపరమైన చర్యలు తీసుకుంటూ బాధితులకు సత్వర న్యాయం జరిగేలా చర్యలు చేపట్టాలని ఆదేశించారు. ప్రజల సమస్యల పరిష్కారానికి పోలీసు శాఖ ఎల్లప్పుడూ ప్రాధాన్యత ఇస్తుందని, పోలీసు స్టేషన్లకు వచ్చే ప్రతి ఫిర్యాదుదారుతో మర్యాదపూర్వకంగా వ్యవహరించి, వారి వినతులను బాధ్యతతో స్వీకరించి, పారదర్శకంగా విచారణ నిర్వహించి త్వరితగతిన పరిష్కరించేలా అధికారులు పనిచేయాలని జిల్లా ఎస్పీ సూచించారు. ప్రజలకు పోలీసు శాఖను మరింత చేరువ చేయడమే లక్ష్యంగా ప్రజావాణి కార్యక్రమం ద్వారా ప్రజల సమస్యలను సకాలంలో పరిష్కరించేందుకు జిల్లా పోలీసు శాఖ నిరంతరం కృషి చేస్తోందని జిల్లా ఎస్పీ శ్రీమతి డి.జానకి, ఐపీఎస్ తెలిపారు.

# అంత్యక్రియలకు ఆర్థిక సాయం అందించిన అభిమన్యు రెడ్డి...

**మహబూబ్ నగర్ బ్యూరో, జూలై 20 (వార్తా వేదిక సూర్య):**
రాజాపూర్ మండలం పలుగుగుట్ట తాండాకు చెందిన రఘు (26) మృతి చెందడంతో బీఆర్ఎస్ పార్టీ యువనేత చించోడ్ అభిమన్యు రెడ్డి కుటుంబ సభ్యులను పరామర్శించి తన ప్రగాఢ సానుభూతిని వ్యక్తం చేశారు.

మృతుడి కుటుంబానికి అండగా నిలుస్తూ అంత్యక్రియల ఖర్చుల నిమిత్తం రూ.5,000 నగదు ఆర్థిక సహాయాన్ని అభిమన్యు యువసేన సభ్యుల ద్వారా అందజేశారు. ఈ సందర్భంగా బాధిత కుటుంబానికి ధైర్యం చెప్పి, అవసరమైన సహకారం అందిస్తామని హామీ ఇచ్చారు.

ఈ కార్యక్రమంలో రాంగోపాల్, రఘునందన్, మోహన్, పరమేష్, హరీష్, మున్న, శంకర్, రవి, భూటు, రమేష్, పూల్‌సింగ్, తండా వాసులు, బీఆర్ఎస్ పార్టీ నాయకులు, యువసేన సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# లింగసానిపల్లి గ్రామంలో నూతన పాఠశాల భవనం మంజూరు చేయాలని కలెక్టర్ ఆఫీస్ లో బిఎస్ఎఫ్ వినతి

**నాగర్ కర్నూల్ జులై 20 ( వార్తా వేదిక సూర్య ) :**




నాగర్ కర్నూల్ జిల్లాలోని బహుజన్ స్టూడెంట్ ఫెడరేషన్ రాష్ట్ర కార్యదర్శి కే.రామకృష్ణ అధ్వర్యంలో లింగసానిపల్లి గ్రామంలో నూతన పాఠశాల భవనం మంజూరు చేయాలని.కలెక్టర్ కార్యాలయంలో బిఎస్ఎఫ్ వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ గత ప్రభుత్వంలో గ్రామస్థులు చాలా సార్లు అధికారులను అడిగితే నూతన భవనం నిర్మిస్తామని చెప్పారు.కానీ మాటలకే పరిమితమై, మనబడి మన ఊరు పథకం లో ఎంపిక చేస్తామని చేతులు దులుపుకోవడం జరిగింది. నూతనంగా ప్రభుత్వం ఏర్పడి దాదాపుగా రెండు సవత్సరాలు దాటినా కూడా ఈ ప్రభుత్వం కూడా పట్టించుకోకపోవడం చాలా భాధాకరం అని అన్నారు.

పాఠశాలలో కనీసం తాగే నీళ్ళు కూడా లేవు అని అన్నారు. మూత్రశాలలు, మరుగు దొడ్లు కూడా లేవు అని అన్నారు.ఈ పాఠశాల శితిలావస్థలో ఉన్న పాఠశాల ఎప్పుడు కూలి పోతుందో తెలియదని అన్నారు.ఈ పాఠశాలకు మిషన్ భగీరథ నీటి కనెక్షన్ ఇవ్వాలని అన్నారు. ఈ పాఠశాలను వెంటనే సంభధిత విద్య అధికారులు పరిశీలించి అమ్మ ఆదర్శ పాఠశాల పథకానికి ఎంపిక చేసి నూతన ప్రభుత్వ పాఠశాల భవనాన్ని మంజూరు చేయాలి అని అన్నారు. ఈ కార్యక్రమం లో బిఎస్ఏఫ్ జిల్లా అధ్యక్షులు సాయిబాబు, బిఎస్ఏఫ్ నాయకులు బోనాసి భాస్కర్,దన్ను అంజి,రఘురామ్, శరత్ తదితరులు పాల్గొన్నారు.

# ఎస్ఐఆర్ డిజిటలైజేషన్ ప్రక్రియను ఆకస్మికంగా తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్ హెమంత కేశవ్ పాటీల్

**నాగర్‌కర్నూల్ జులై 20 ( వార్తా వేదిక సూర్య ) :**
బిజినపల్లి మండల పరిధిలోని వట్టెం గ్రామంలో జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాలలో కొనసాగుతున్న స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ ఎస్ఐఆర్ డిజిటలైజేషన్ ప్రక్రియను జిల్లా కలెక్టర్ హెమంత కేశవ్ పాటీల్ సోమవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. డిజిటలైజేషన్ ప్రక్రియ పురోగతిని పరిశీలించిన ఆయన, అక్కడ విధులు నిర్వహిస్తున్న అధికారులతో మాట్లాడి చేపడుతున్న చర్యలపై వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ఎస్ఐఆర్ డిజిటలైజేషన్ ప్రక్రియను ఎలాంటి లోపాలకు తావులేకుండా నిర్ణీత గడువులోగా పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. ప్రతి ఓటరికి ఈ ప్రక్రియపై సమగ్ర అవగాహన కల్పించాలని, ఆగస్టు 3వ తేదీలోగా ఎన్యుమరేషన్ ఫారాలను సమర్పించని వారి వివరాలు ఓటర్ల జాబితాలో నమోదు కాకపోవచ్చనే విషయాన్ని ప్రతి ఓటరికి స్పష్టంగా తెలియజేయాలని సూచించారు.

అర్హత కలిగిన ఏ ఒక్క ఓటరు కూడా నమోదు ప్రక్రియకు దూరం కాకుండా అధికారులు ప్రత్యేక శ్రద్ధ వహించాలని కలెక్టర్ ఆదేశించారు. ఇంటింటికీ వెళ్లి ఓటర్లకు అవసరమైన సమాచారం అందిస్తూ, అర్హులైన ప్రతి ఒక్కరి వివరాలు డిజిటలైజేషన్ ప్రక్రియలో తప్పనిసరిగా నమోదు అయ్యేలా చర్యలు చేపట్టాలని ఆదేశించారు.

అదేవిధంగా, అనర్హులైన ఓటర్ల పేర్లు జాబితాలో కొనసాగకుండా చూడడంతో పాటు, ఒకే వ్యక్తికి రెండు చోట్ల ఓటరు నమోదు డూప్లికేట్ నమోదు జరగకుండా అధికారులు అత్యంత అప్రమత్తంగా వ్యవహరించాలని సూచించారు. ఓటర్ల జాబితా పారదర్శకంగా, ఖచ్చితత్వంతో రూపొందేలా ఎన్నికల సంఘం నిబంధనలను కచ్చితంగా అమలు చేయాలని స్పష్టం చేశారు.

## ప్రమాదకరంగా ధర్మారెడ్డిపల్లి కాలువ..

# కల్వర్టుపై సైడ్ గోడలను నిర్మించాలి

**- సిపిఎం డిమాండ్**

**వలిగొండ: జులై 20 (వార్తా వేదిక సూర్య)**

వలిగొండ చౌటుప్పల్ మెయిన్ రోడ్డు కు కింది నుండి వెళ్తున్న జాలు కాలువ పరిధిలోని ప్రమాదకరంగా ఉన్న ధర్మారెడ్డిపల్లి కాలువ కల్వర్టుపై సైడ్ గోడలను నిర్మించాలని సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు మద్దెల రాజయ్య,సిపిఎం మండల కార్యదర్శి సిర్పంగి స్వామి లు డిమాండ్ చేశారు. సోమవారం రోజున మండల పరిధి లోని జాలు కాలువ గ్రామ శివారులో గోకారం నుండి వెల్లంకి కి వెళ్లే ధర్మారెడ్డిపల్లి కాలువ ప్రమాదకర కల్వర్టు ను పరిశీలించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ధర్మారెడ్డి పల్లి కాలువ కాంట్రాక్టర్ కాల్వకు మరమ్మత్తులు చేసే భాగంగా కల్వర్టుకు ఇరువైపులా గోడలను నిర్మించకుండా పోసిన మట్టి మొత్తం కాల్వలోకి కొట్టుకుపోయి గుంతలు ఏర్పడ్డాయని దీనితో మూలమలుపు కావడం వల్ల అనేక మంది ప్రయాణికులు రాత్రి సమయాల్లో దానిలో పడిపోయిన పరిస్థితులు ఉన్నాయని ఎలాంటి ప్రాణహాని జరగకముందే కాంట్రాక్టర్ ఇప్పటికైనా స్పందించి ప్రమాదకరంగా ఉన్న కల్వర్టుకు ఇరువైపులా సైడ్ గోడలను నిర్మించాలని డిమాండ్ చేశారు ఇరిగేషన్ శాఖ అధికారులు కనీస పర్యవేక్షణ లేకుండా కాల్వ మరమ్మత్తు పనుల విషయంలో ఉదాసీనంగా వ్యవహరించడం వల్ల ఈ రకంగా నాసిరకమైన పనులు జరుగుతున్నాయని నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్న ఇరిగేషన్ శాఖ అధికారులపై జిల్లా కలెక్టర్ స్పందించి తగిన చర్యలు తీసుకోవాలని వారు డిమాండ్ చేశారు ఈ గుంతలు నిత్యం చౌటుప్పల్ వలిగొండ కు ప్రయాణం చేస్తున్న అనేకమంది ప్రయాణికులకు శాపంగా మారాయని వీటిలో పడితే మనుషుల ప్రాణాలు పోతాయని మనుషుల ప్రాణాలు పోతే మాత్రమే అధికారులు స్పందిస్తారా? వారు ప్రశ్నించారు వెంటనే అధికారులు ఇట్టి స్థలాన్ని పరిశీలించి గోడలను నిర్మాణం చేయించాలని లేనిపక్షంలో ఆ స్థలం వద్ద సిపిఎం ఆధ్వర్యంలో ఆందోళన చేపడతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో గోకారం మాజీ సర్పంచ్ సిర్పంగి శ్రీరాములు, మండల కమిటీ సభ్యులు కవిడే సురేష్,నాయకులు మద్దెల మారయ్య,రాపోతు వెంకులు, ఇంద్రారెడ్డి,చేగూరి నగేష్, గంగాపురం వెంకటేశం, కృష్ణ, తదితరులు పాల్గొన్నారు.






# గ్రామానికి ఆర్టీసీ బస్సు పున ప్రారంభించిన సర్పంచ్ ర్యాకాల సంతోషా శ్రీనివాస్



**భువనగిరి రూరల్ జులై 20 వార్త వేదిక సూర్య**

భువనగిరి మండలం తాజ్ పూర్ గ్రామానికి ఆర్టీసీ బస్సు పున ప్రారంభం కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ పాల్గొన్నారు ఆర్టీసీ బస్సుకు ప్రత్యేక పూజలు చేసి ప్రారంభించారు ఈ సందర్భంగా ర్యాకల సంతోష శ్రీనివాస్ మాట్లాడుతూ గ్రామ ప్రజలకు ముఖ్యంగా విద్యార్థి విద్యార్థులకు గత కొన్ని రోజులుగా బస్సు సౌకర్యం నిలిచిపోవడంతో యాదగిరిగుట్ట డిపో మేనేజర్ తో చర్చించి బస్సును పునరుద్ధించారు సోమవారం ఉదయం గ్రామం మీదగా వెళ్లే బస్సుకు గ్రామం లో గాంధీ విగ్రహం దగ్గర పున ప్రారంభ పూజ కార్యక్రమం నిర్వహించారు ఈ కార్యక్రమంలో సామాజికవేత్త డాక్టర్ ర్యాకల శ్రీనివాస్ ఉప సర్పంచ్ వరిగంటి కృష్ణ వాట్సాప్ పల్లె పార్టీ కృష్ణ మహమ్మద్ గాలిబ్. యాకూబ్ రామకృష్ణ. లక్ష్మీ బాలరాజ్. షేక్ అహ్మద్. గ్రామ పెద్దలు మహిళలు విద్యార్థి విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు

# ప్రభుత్వం ఇచ్చిన 6 గ్యారంటీలను వెంటనే అమలు చేయాలి

**భారత జాతీయ మహిళా సమాఖ్య డిమాండ్**

**మోటకొండూరు మండల 3వ మహాసభలో నూతన కమిటీ ఎన్నిక**

**మోటకొండూరు, జులై 20(వార్త వేధిక సూర్య):-** రాష్ట్ర ప్రభుత్వం ఎన్నికల సమయంలో పేద ప్రజలకు ఇచ్చిన ఆరు గ్యారంటీలను తక్షణమే అమలు చేయాలని భారత జాతీయ మహిళా సమాఖ్య డిమాండ్ చేసింది. యాదాద్రి భువనగిరి జిల్లా మోటకొండూరు మండలంలోని చాడ గ్రామంలో భారత జాతీయ మహిళా సమాఖ్య 3వ మండల మహాసభ సోమవారం ఘనంగా జరిగింది. ఈ సభకు చొప్పరి భాగ్యమ్మ, ఆలేటి సబిత, రేపాక ఉమా అధ్యక్ష వర్గంగా వ్యవహరించారు. ఈ మహాసభకు ముఖ్య అతిథిగా హాజరైన జిల్లా ప్రధాన కార్యదర్శి బండి జంగమ్మ మాట్లాడుతూ.. నేటి సమాజంలో మహిళలకు స్వేచ్ఛ కరువైందన్నారు. చట్టసభల్లో మహిళలకు 33 శాతం రిజర్వేషన్లు కల్పించే చట్టాన్ని కేంద్ర ప్రభుత్వం వెంటనే అమలు చేయాలని డిమాండ్ చేశారు. అలాగే రాష్ట్ర ప్రభుత్వం పేద మహిళలకు ఇందిరమ్మ ఇళ్లు, ఇళ్ల స్థలాలు, పెన్షన్లు, రేషన్ కార్డులు, నెలకు రూ. 2500 ఆర్థిక సాయం, 200 యూనిట్ల ఉచిత విద్యుత్ పథకాలను వెంటనే అందించాలన్నారు. మహిళలపై జరుగుతున్న లైంగిక దాడులు, గృహహింసను అరికట్టేందుకు పోక్సో తదితర చట్టాలను కఠినంగా అమలు చేసి రక్షణ కల్పించాలని కోరారు. ప్రభుత్వాలు స్పందించకుంటే మహిళలను ఐక్యపరిచి పెద్ద ఎత్తున ఉద్యమాలు, పోరాటాలు నిర్వహిస్తామని ఆమె హెచ్చరించారు.

**నూతన కమిటీ ఏకగ్రీవ ఎన్నిక**

అనంతరం 21 మంది సభ్యులతో మోటకొండూరు మండల నూతన కమిటీని మహాసభ ఏకగ్రీవంగా ఎన్నుకుంది. గౌరవాధ్యక్షురాలు చొప్పరి భాగ్యమ్మ,అధ్యక్షురాలు దామర లక్ష్మి,ఉపాధ్యక్షులు రేపాక ఉమా, మంచాల పద్మ,ప్రధాన కార్యదర్శి మంచాల రాధమ్మ,సహాయ కార్యదర్శులు,ఆలేటి సబిత, మంత్రి రేణుక,కోశాధికారి దొంతి వెంకటమ్మ లు ఎన్నికయ్యారు. ఈ కార్యక్రమంలో సీపీఐ జిల్లా సహాయ కార్యదర్శి బోలగాని సత్యనారాయణ, మండల పార్టీ కార్యదర్శి గాదేగాని మాణిక్యం, జిల్లా మహిళా సమాఖ్య గౌరవాధ్యక్షురాలు గుర్రం రాజమణి, జిల్లా నాయకురాలు వడ్లకొండ భారతమ్మ తదితరులు పాల్గొన్నారు.



# రేషన్ కార్డు లబ్ధిదారులందరూ ఈ కేవైసీ చేయించుకోవాలి

**మోత్కూరు, జులై 20 ( వార్త వేదిక సూర్య):** మండల పరిధిలో ఉన్న రేషన్ కార్డు లబ్ధిదారులందరూ ఈ కేవైసీ చేయించుకోవాలని తహశీల్దార్ పి.జ్యోతి అన్నారు. సోమవారం ఆమె విలేకరులతో మాట్లాడుతూ రేషన్ కార్డుదారుడు తమ కార్డులో ఎంతమంది పేర్లు ఉంటే అందరూ తప్పనిసరిగా ఈ కేవైసీ చేయించుకోవాల్సిందేనని అన్నారు. పొరపాటున ఈ కేవైసీ చేయించుకోకపోతే రాష్ట్ర ప్రభుత్వం నుంచి వచ్చే పథకాలు అన్ని ఆగిపోతాయని పేర్కొన్నారు.



# నేడే ఘనంగా వంగపల్లి 'ప్యాక్స్' నూతన పాలకవర్గ ప్రమాణ స్వీకారం

**- ముఖ్య అతిథిగా ప్రభుత్వ విప్, ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య**

**- అధిక సంఖ్యలో రైతులు, నాయకులు తరలిరావాలని పాలకవర్గం పిలుపు**



**మోటకొండూరు/వార్త వేధిక సూర్య :-** వంగపల్లి ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం నూతన చైర్మన్ మరియు పాలకవర్గ డైరెక్టర్ల ప్రమాణ స్వీకార మహోత్సవానికి సర్వం సిద్ధమైంది. మంగళవారం జరగనున్న ఈ ప్రతిష్టాత్మక కార్యక్రమానికి ఆలేరు శాసనసభ్యులు, ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య ముఖ్య అతిథిగా విచ్చేయనున్నారు. ఈ మహోత్సవంలో వంగపల్లి ప్యాక్స్ నూతన చైర్మన్‌గా నెమ్మాని సుబ్రహ్మణ్యం బాధ్యతలు స్వీకరించనున్నారు. ఆయనతో పాటు ప్యాక్స్ పాలకవర్గ డైరెక్టర్లుగా భాస్కరుని రఘునాధరాజు, కొల్లూరి పుష్ప, గిరబోయిన మానస, కొక్కలకొండ ఉపేందర్, ఎర్ర సంజీవ, వై. సిద్దిరాజ్, కల్లేపల్లి మహేందర్, గుజ్జ బలరాం, జోగు విలయ్య, జోగు శంకర్, గడ్డ లలిత, కుండె ఆంజనేయులు తదితరులు ప్రమాణ స్వీకారం చేయనున్నారు. ఈ ప్రమాణ స్వీకార కార్యక్రమానికి కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకులు, కార్యకర్తలు, అభిమానులు, ప్రజాప్రతినిధులు మరియు వివిధ గ్రామాల రైతులు, ప్రజలు అధిక సంఖ్యలో విచ్చేసి కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ప్యాక్స్ చైర్మన్, పాలకవర్గ డైరెక్టర్లు ఒక సంయుక్త ప్రకటనలో ఆహ్వానించారు.

## చేనేత సహకార సంఘం నూతన కార్యవర్గ పదవీ బాధ్యత

# పాల్గొన్న మున్సిపల్ చైర్మన్ వైస్ చైర్మన్

**భువనగిరి టౌన్ జులై 20, వార్త వేదిక సూర్య :**

భువనగిరి చేనేత సహకార సంఘం నూతన కార్యవర్గ పదవీ బాధ్యతలు స్వీకార కార్యక్రమం లో పాల్గొన్న పురపాలక చైర్మన్ తంగళ్ళపల్లి శ్రీవాణి రవికుమార్. వైస్ చైర్మన్ పోతంశెట్టి మంజుల వెంకటేశ్వర్లు. ఈ సందర్భంగా మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి ఆధ్వర్యంలో చేనేతల కోసము ప్రత్యేకంగా గుర్తించి వారికి ప్రభుత్వం నుంచి అన్ని విధాలుగా కార్మికుల కోసము కృషి చేస్తుందని అన్నారు. చేనేత కార్మికుల కోసం రాష్ట్ర ప్రభుత్వం కృషి చేస్తుంది చేనేత కార్మికుల సంక్షేమం మార్కెటింగ్ విస్తరణ ప్రభుత్వం కృషి చేస్తుందని అన్నారు. ఈ కార్యక్రమంలో వైస్ చైర్మన్ పోతంశెట్టి మంజుల వెంకటేశ్వర్లు. వాడు కౌన్సిలర్ అమర్. ఎక్స్ అఫీషియల్ మెంబర్ బడుగు శంకర్. కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షుడు కూర వెంకటేష్. బి జ్యోతి . చేనేత హౌలీ శాఖ ఏడిఓ. చేనేత సహకార సంఘం సిడిఈ సంతోష్. కస్తూరి శ్రీనివాస్. మాజీ డైరెక్టర్ అందే కృష్ణ. సుధాకర్ సంగం అధ్యక్షులు గర్దాస్ చంద్రమౌళి. కార్యదర్శి పాలకవర్గ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.




# మూడు నెలల రేషన్ బియ్యం పంపిణీ విధానాన్ని రద్దు చేయాలి

**- ఏఐటీయూసీ ఆధ్వర్యంలో నిరసన**

**భువనగిరి టౌన్ జులై 20 వార్త వేదిక సూర్య**

సోమవారం ఏఐటీయూసీ అనుబంధ తెలంగాణ రాష్ట్ర సివిల్ సప్లై హమాలీస్ యూనియన్ ఆధ్వర్యంలో యాదాద్రి జిల్లా కమిటీ ఆధ్వర్యంలో కలెక్టరేట్ కార్యాలయం ముందు నిరసన ప్రజావాణి సందర్భంగా ఆర్డీవో కృష్ణారెడ్డి మరియు సివిల్ సప్లై డిఎం హరికృష్ణ వినతి పత్రం సమర్పించడం జరిగింది. ఈ సందర్భంగా ఇమ్రాన్ మాట్లాడుతూ హమాలీలు కూడా మనుషులే కానీ యంత్రాలు కాదని 3 నెలల బియ్యాన్ని ఒకటే నెల ఎలా దిగుమతి చేస్తారని ఆయన ప్రశ్నించారు... 3 నెలలకు ఒకేసారి రేషన్ బియ్యం పంపిణీ విధానం వల్ల హ మాలీ కార్మికులు, రేషన్ డీలర్లు, లబ్ధిదా రులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని తెలిపారు. ఈ విధానంతో హ మాలీలకు ప్రతి నెల పని లేక ఉపాధి దెబ్బతింటోందని, ఆదాయం తగ్గి కుటు ంబాల జీవనం కష్టమవుతోందన్నారు. అలాగే ఒకేసారి భారీ మొత్తంలో బియ్యం నిల్వ చేయాల్సి రావడం వల్ల రేషన్ దుకా ణాల్లో స్థలాభావం ఏర్పడుతోందని, వర్షాకా లంలో బియ్యం తడవడం, నాణ్యత దెబ్బ తినే ప్రమాదం ఉందని పేర్కొన్నారు. మూ డు నెలల బియ్యాన్ని ఇంట్లో నిల్వ చేసు కునేందుకు పేద కుటుంబాలకు తగిన స్థలం లేక తీవ్ర ఇబ్బందులు ఎదురవుతున్నా యని తెలిపారు. ఈ సందర్భంగా ప్రభు త్వం వెంటనే మూడు నెలలకు ఒకసారి రేషన్ బియ్యం పంపిణీ విధానాన్ని రద్దు చే సి, గతంలో అమలులో ఉన్నట్లుగా ప్రతి నె లా రేషన్ బియ్యం పంపిణీ పునరు ద్ధరించాలని డిమాండ్ చేశారు. అలాగే ప్రతి నెల 1వ తేదీన సివిల్ సప్లై హమా లీల బిల్లులను చెల్లించాలని, జిల్లాలోని భువనగిరి, చౌటుప్పల్ కేంద్రాల్లో ప్రభుత్వ సొంత సివిల్ సప్లై గోడౌన్లను నిర్మించాలని, పెంచిన కూలీల రేట్ జిఓను వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేశారు. ఈ డిమాండ్లను ప్రభుత్వం వెంటనే పరిష్కరించాలని, లేనిపక్షంలో ఏఐటీ యూసీ అనుబంధ తెలంగాణ రాష్ట్ర సివిల్ సప్లై హమాలీస్ యూనియన్ ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమాలు చేపడతామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏఐటీ యూసీ జిల్లా కార్యవర్గ సభ్యులు సామల శోభన్ బాబు, హమాలీ యూనియన్ జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ గౌరవంతుల శ్రీనివాస్, జిల్లా అధ్యక్షులు పల్లె శ్రీనివాస్, ఉపా ధ్యక్షులు జంగ నర్సయ్య, ప్రధాన కార్యదర్శి పాపగళ్ల శంకరయ్య, సహాయ కార్యదర్శి పురుగుల రవి, కోశాధికారి గొరిగే శంకరయ్య, నాయకులు పిన్నం జగన్, మ డుగుల స్వామి, కొట్టూరి శ్రీను, బోదల యాదయ్య, స్వామి, మైసమ్మ, గణేష్, కిష్ట య్య, సైదులు, జహంగీర్ పాల్గొన్నారు.




# ఈశ్వరమ్మకు శివ చరణ్ రెడ్డి వెంటనే క్షమాపణ చెప్పాలి

**- ఓయూ జేపీసీ నేత గణేష్**



**మోత్కూరు, జులై 20 ( వార్త వేదిక సూర్య):** ఇటీవల యాదగిరిగుట్ట ఆలయ అభివృద్ధి కమిటీ సభ్యులుగా నియమితులైన ఈశ్వరమ్మ యాదవ్ పై అగ్రకులాల అహంకారంతో అసభ్య పదజాలంతో ఇష్టానుసారంగా మాట్లాడిన యువజన కాంగ్రెస్ రాష్ట్ర అధ్యక్షులు జక్కిడి శివ చరణ్ రెడ్డి ని తక్షణమే ఆమె కు క్షమాపణలు చెప్పాలని ఓయూ జేఏసీ నేత బారాస యువజన సంఘం రాష్ట్ర నాయకులు డాక్టర్ బుషిపాక గణేష్ మాదిగ డిమాండ్ చేశారు. సోమవారం హైదరాబాద్ లోని ఆమె నివాసంలో తమ సంఘం నాయకులతో కలిసి ఆమెను మర్యాద పూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా గణేష్ మాదిగ మాట్లాడుతూ 80 సంవత్సరాల పైగా ఉన్న ఆమె బహుజనుల కోసం ఎన్నో పోరాటాలు నిర్వర్తించారని పేర్కొన్నారు. బడుగు బలహీన వర్గాల బీసీ బిడ్డగా ఆలయ కమిటీలో సభ్యులుగా నియమించినందున ఓర్వలేని తనంగా తన అగ్రకులాన్ని, అధికారం మదంతో అడ్డం పెట్టుకొని,అహంకారంగా మాట్లాడటం దురదృష్టకరమన్నారు. ఈశ్వరమ్మకు క్షమాపణలు చెప్పకుండా రాష్ట్ర ప్రభుత్వం అతనికి ఇద్దరు గన్మెన్లు కల్పించడం అంటే ఎస్సీ ఎస్టీ బీసీలపై ఎంత చిన్నచూపు ఉందో అర్థమౌతుందన్నారు.. శివచరణ్ రెడ్డి క్షమాపణ చెప్పేదాకా చేస్తే బీసీలు ఐక్యంగా రాష్ట్రవ్యాప్తంగా పోరాటాలు నిర్వహించాలని పిలుపునిచ్చారు.

# వీఆర్ఏ లకు వేతనాలు చెల్లించాలని డి.ఆర్.ఓకు వినతి

**మోత్కూరు, జులై 20 ( వార్త వేదిక సూర్య):**

గత 4 నెలల నుంచి పెండింగ్ లో వి.ఆర్.ఏ. వేతనాలను వెంటనే విడుదల చేయాలని వి.ఆర్. ఏ వారసులు ప్రభుత్వాన్ని కోరారు. సోమవారం వి.ఆర్. ఏ .వారసులు జిల్లా కలెక్టర్ కార్యాలయంలో గ్రీవెన్స్ డే లో జిల్లా రెవెన్యూ అధికారికి వినతి పత్రాన్ని అందజేశారు . ఈ సందర్భంగా పలువురు వి.ఆర్ ఏ. వారసులు మాట్లాడుతూ మోత్కూరు ఎస్‌టీవో కార్యాలయంలో బిల్లులు సిద్ధం చేయకపోవడం వల్లే వేతనాలు అందడం లేదన్నారు. రాష్ట్ర ప్రభుత్వం 61 సంవత్సరాలు నిండిన వీఆర్ఏలకు 4నెలల వేతనాలు చెల్లించాలని నిర్ణయించినప్పటికీ, మోత్కూరు ఎస్‌టీవో మోత్కూరు,ఆత్మకూరు (ఎం) ,గుండాల, అడ్డగూడూరు మండలాల పరిధిలోని కార్యాలయం నుంచి బిల్లులు సిద్ధం చేయకపోవడంతో చెల్లింపులు నిలిచిపోయాయని తెలిపారు. ఇతర మండలాలల్లో సంబంధిత వీఆర్ఏల వారసులకు ఇప్పటికే వేతనాలు విడుదలయ్యాయని,ఒక్క , మోత్కూరు మండలంలో మాత్రం ఇప్పటికీ పెండింగ్‌లో ఉన్నాయని పేర్కొన్నారు. ఇప్పటికైనా వేతనాలు చెల్లించే విధంగా చర్యలు తీసుకోవాలని కోరగా డి.ఆర్.ఓ ను ఆమె సానుకూలంగా స్పందించినట్లు తెలిపారు. ఈ వినతి పత్రాన్ని ఇచ్చిన వారిలో వీఆర్ఏ వారసులు జక్కుల మల్లయ్య గొడుగు మత్స్యగిరి, కిషోర్ మల్లేశం, శ్రీశైలం తదితరులు ఉన్నారు.

వార్త వేదిక సూర్య
VAARTHA VEDHIKA SURYA - TELUGU DAILY
సంపుటి : 2, సంచిక : 62 || మంగళవారం || జులై 21, 2026





# సంక్షోభంలో సాగు.. ఆందోళనలో అన్నదాత

వ్యవసాయం చేయాలా.. వద్దా..? అనే సంఘర్షణలో రైతు అనిశ్చిత వర్షాలు .. పెరిగిన సాగు ఖర్చులు.. అందని గిట్టుబాటు ధరలు పకృతి నుంచి మార్కెట్ వరకు ప్రతి అడుగులోనూ రైతుకు అగ్ని పరీక్షే..

**మోత్కూరు, జులై 20 ( వార్త వేదిక సూర్య):** దేశానికి అన్నం పెట్టే రైతు నేడు తీవ్రమైన అనిశ్చితి మధ్య సాగు కొనసాగిస్తున్నాడు. ఒకప్పుడు ఖరీఫ్ సీజన్ అంటే ఆశలు, ఆనందానికి ప్రతీక, ప్రస్తుతం అదే సీజన్ రైతుకు ఆందోళనకు మరో పేరుగా మారింది. పొలంలో అడుగుపెట్టి ముందు ఈసారి సాగు చేయాలా.... వద్దా....? అనే ప్రశ్న ప్రతి రైతు మనసులో మొదలైంది. పంట వేస్తే వర్షం పడుతుందో లేదో తెలియదు. వర్షం పడిన వంట నిలుస్తుంధనే హామీ లేదు. పంట బాగా పండించిన గిట్టుబాటు ధర వస్తుందనే నమ్మకం ( ఆశలు ) లేవు. పెరుగుతున్న పెట్టుబడులు, మారుతున్న వాతావరణం, అస్థిరమైన మార్కెట్ పరిస్థితుల మధ్య రైతు ప్రతి సీజన్ ను ఒక కొత్త పరీక్షగా ఎదుర్కొంటున్నాడు. దేశ ఆహార భద్రతకు వెన్నుముక నిలిచిన అన్నదాత నేడు తన భవిష్యత్ పైనే ఆందోళన ( ఆవేదన) చెంద వల్సిన పరిస్థితి ఏర్పడింది. ఖరీఫ్ ప్రారంభమే కఠిన పరీక్షగా మారే.. ఈ ఏడాది రాష్ట్రంలో అనేక ప్రాంతాలలో నైరుతి పవనాలు పురోగతి ఆశించినంతగా లేకపోవడంతో విత్తనాల విత్తనం,ఆలస్యమైంది. తొలకరి వర్షాలకు నమ్మి విత్తిన రైతులు తర్వాత వర్షాలు లేకపోవడంతో మళ్లీ విత్తే పరిస్థితి ఎదురైంది.

మరికొన్ని ప్రాంతాలలో తక్కువ సమయంలో కురిసిన భారీ వర్షాలు పొలాలలో నీరు నిలిచే పరిస్థితిని సృష్టించాయి. ఒకే జిల్లా ఒకే మండలం వర్షాభావం మరో మండలంలో అధిక వర్షపాతం కనిపించడం రైతు ప్రణాళికను ఆర్థికంగా దెబ్బతీస్తుంది. పెట్టుబడి పెరిగిన ఆదాయం అంత్యంతే. వ్యవసాయంలో పెట్టుబడి వ్యయం ఏటా పెరుగుతూనే ఉంది. ప్రధానంగా ఇటీవల కాంప్లెక్స్ ఎరువుల ధరలు 20 నుంచి 30% వరకు పెరగడం రైతుపై అదనపు భారం మోపింది. విత్తనాలు, ఎరువులు, పురుగుల మందులు కలుపు నివారణ మందులు, డీజిల్ ,విద్యుత్ యంత్రాల అద్దె, కూలీల వేతనాలు అన్ని భారీగా పెరిగాయి. ఒక ఎకరం సాగు అయ్యే ఖర్చు గణనీయంగా పెరిగిన రైతు చేతిలో మిగిలేదే ఆదాయం మాత్రం పెరగడం లేదు. గిట్టుబాటు ధర రైతుకు అందని ద్రాక్ష.. రైతు సమస్య పంట పండించే వరకు కాదు. పంట అమ్మే సమయంలోనే అసలు సంక్షోభం మొదలవుతుంది. దిగుబడి బాగుంటే ధరలు పడిపోతాయి. ధరలు పెరిగితే దిగుబడి తగ్గుతుంది. రాష్ట్ర ప్రభుత్వం కనీసం మద్దతు ధర ప్రకటించిన ప్రతి రైతుకు అది అందడం లేదు. స్థానిక మార్కెట్ లో మధ్యవర్తుల ఆధిపత్యం, గిడ్డంగుల కొరత, శీతాల నిల్వల కేంద్రాల లేమి, ప్రాసెసింగ్ పరిశ్రమల కొరత వల్ల రైతు తప్పనిసరిగా తక్కువ ధరకు పంటలు అమ్ముకోవాల్సిన పరిస్థితి నెలకొంది. ఎరువుల సరపర బ్లాక్ మార్కెట్ లో మరో సమస్య... దేశంలో వినియోగించే పా స్మెటిక్, పొటాషిక్ ఎరువుల మోడీ పదార్థాలలో అధిక భాగం , దిగుమతుల పైనే ఆధారపడి ఉంటుంది. అంతర్జాతీయ మార్కెట్ లో ధరల మార్పు దేశీయ ధరలపై ప్రత్యక్ష, ప్రభావం చూపుతున్నాయి. నేల



ఆరోగ్యం క్షీణిస్తేనే...... రసాయన, ఎరువుల అధిక వినియోగం, సేంద్రియ పదార్థాలు, విని యోగం తగ్గిపోవడం మట్టి పరీక్షలు చేయకుండా ఎరువులు వేయడం వల్ల, భూమి సారం క్రమంగా తగ్గుతుంది. వ్యవసాయానికి దూరమౌవుతున్న యువత. ఒకప్పుడు వ్యవసాయం గౌరవ ప్రద మైన జీవన విధానం, ప్రస్తుతం అది అధిక ప్రమాదం ఉన్న వృత్తిగా యువత భావిస్తోంది. పెట్టుబడి ఎక్కువ, లాభం అనిశ్చితం, పకృతి అనుకూలించకపోవ డం, మార్కెట్ లో స్థిరత్వం లేకపోవడం వల్ల యువత ఇతర రంగాల వైపు మొగ్గ చూపుతున్నారు. రైతుకు భరోసా ఇవ్వాల్సిన సమయం ఇదే.... తన కుటుంబం గురించే కాదు... దేశ ఆహార భద్రత,, గ్రామీణ ఆర్థిక వ్యవస్థ భవిష్యత్ గురించి, రైతు నిలబడితేనే వ్యవసాయం నిలుస్తుంది. వ్యవసాయం చేయాలా... వద్దా.... ఈ ప్రశ్న ఒక రైతే కాదు.. దేశం ముందున్న ప్రశ్న ఈ సమూహం రైతు మనసులో ఉన్నంతకాలం వ్యవసాయ రంగం సంక్షోభం నుండి బయట పడదు. ఈ సమయంలో వ్యవసాయం చేసే విధంగా ధైర్యం కల్పించే విధంగా కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ఆ దిశగా కృషి చేయవల్సిన సమయం ఆసన్నమైంది.

# ప్రజావాణి దరఖాస్తులను పెండింగ్ లేకుండా పరిష్కరించాలి

రెవెన్యూ అదనపు కలెక్టర్



**భువనగిరి టౌన్ జులై 20. వార్త వేదిక సూర్య**
సోమవారం కలెక్టరేట్ సమావేశ కార్యాలయంలో ప్రజావాణి కార్యక్రమంలో రెవెన్యూ అదనపు కలెక్టర్ వెంకా రెడ్డి , డిఆర్ఓ జయమ్మ తో కలిసి వివిధ ప్రాంతాల ప్రజల నుండి వచ్చిన 92 అర్జీలను స్వీకరించారు. ప్రజావాణిలో వచ్చిన దరఖాస్తులను సంబంధిత అధికారులు పెండింగ్ లేకుండా ఎప్పటికప్పుడు క్షేత్రస్థాయిలో పరిశీలించి సమస్యలను పరిష్కరించాలన్నారు. అందులో రెవిన్యూ శాఖ 56 ,సర్వే ల్యాండ్స్ 9, గ్రామీణ అభివృద్ధి 6, మున్సిపాలిటీ 4,సంక్షేమ శాఖ 3, పంచాయతీ 3, డిసి ఓ 2, ఇరిగేషన్ 2, వైద్య ఆరోగ్య 2,ఎస్సీ కార్పొరేషన్ , ఎస్సీ డెవలప్మెంట్, ఆర్ అండ్ బి, ఉపాధి కల్పన, జిల్లా పరిషత్ శాఖలకు ఒక్కటి చొప్పున వచ్చాయని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ కలెక్టర్లు సాత్విక్, హౌసింగ్ పీడీ అలివేలు , ఆర్డీవో కృష్ణారెడ్డి , వివిధ శాఖల జిల్లా అధికారులు. తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ హయాంలోనే మహిళలకు పెద్దపీట

కౌన్సిలర్ జాలిగం విఘ్నేష్



**భువనగిరి టౌన్ జులై 20, వార్త వేదిక సూర్య**
భువనగిరి పురపాలక 22వ వార్డు కమ్యూనిటీ హాలులో మహిళలకు ఇందిరమ్మ చీరలు పంపిణీ కార్యక్రమంలో పాల్గొన్న కౌన్సిలర్ .ఈ సందర్భంగా కౌన్సిలర్ మాట్లాడుతూ, కాంగ్రెస్ హయాంలోనే మహిళలకు పెద్దపీట వేసింది , మహిళలు గౌరవంగా బతికేలా ప్రజా పాలన లో మహిళల కోసం ఎన్నో సంక్షేమ అభివృద్ధి కార్యక్రమాలు రాష్ట్ర ప్రభుత్వం చేపడుతుందని కౌన్సిలర్ తెలిపారు. భువనగిరి నియోజవర్గంలో జరిగే ప్రతి ఎన్నికల్లో ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి నేతృత్వంలో కాంగ్రెస్ పార్టీకి నియోజవర్గ ప్రజలు పట్టం కడుతున్నారని అన్నారు. ఈ కార్యక్రమంలో చల్ల కిషోర్, బుషపక బిక్షపతి, మనీష్, మహేందర్, ప్రమోద్, వార్డు ఆఫీసరు రాము, రిసోర్స్ పర్సన్స్ లక్ష్మి.రాధ.వార్డు మహిళలు తదితరులు పాల్గొన్నారు.

# సిరిపురంలో మురుగు నీటి శుద్ధి కేంద్రం ప్రారంభం

**రామన్నపేట జులై 20( వార్తా వేదిక సూర్య)**
రామన్నపేట మండలం సిరిపురం గ్రామంలో నూతనంగా ఏర్పాటు చేసిన మురుగు నీటి శుద్ధి కేంద్రాన్ని ప్రభుత్వ విప్, నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ గ్రామ ప్రజలకు మెరుగైన పారిశుద్ధ్య వసతులు కల్పించడంతో పాటు, పర్యావరణ పరిరక్షణకు దోహదపడే ఇటువంటి అభివృద్ధి కార్యక్రమాలు గ్రామాల సమగ్ర అభివృద్ధికి ఎంతో ఉపయోగపడతాయని ఎమ్మెల్యే అన్నారు. ఈ కార్యక్రమంలో ప్రజాప్రతినిధులు, అధికారులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

# రైతులు ప్రత్యామాయ పంటలను ఎంచుకోవాలి

- మండల వ్యవసాయ అధికారి కీర్తి

**మోత్కూరు, జులై 20 ( వార్త వేదిక సూర్య):** ఎల్.ని.ఓ ప్రభావం కారణంగా వర్షపాతం అనిశ్చితంగా ఉండే అవకాశాలను దృష్టిలో ఉంచుకొని రైతులు ప్రత్నామాయ పంటలను ఎంచుకోవాలని మండల వ్యవసాయ అధికారి వడ్డేమాన్ కీర్తి కోరారు. సోమవారం మండలంలోని ముశిపట్ల గ్రామంలో రైతులకు వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ రైతులకు అధిక నేటి అవసరం ఉన్న పంటలకు బదులుగా తక్కువ నేటితో సాగు చేయగల కంది (రెడ్ గ్రామ్ ) చిరుధాన్యాలు, కూరగాయల సాగు వైపు మళ్ళించాలని సూచించారు. వాతావరణ పరిస్థితులకు అనుగుణంగా పంటల ప్రణాళిక రూపొందించడం ద్వారా రైతులు దిగబడి నష్టాల నుంచి తగ్గించుకోవచ్చునన్నారు. అధికారుల అవగాహన ప్రభావంతో అదే గ్రామానికి చెందిన రైతులు పైళ్ల వెంకట్ రెడ్డి, కొల్లు లక్ష్మయ్య లు ఎల్ నినో పరిస్థితులను దృష్టిలో ఉంచుకొని పత్తి సాగుకు బదులుగా కంది సాగును ఎంపిక చేయాలని నిర్ణయించుకున్నారని, రైతుల నిర్ణయాన్ని వ్యవసాయ శాఖ అధికారులు అభినందించారు. ప్రస్తుత వాతావరణ పరిస్థితిలో పంట వైవిధ్యీకరణ రైతులకు ఆర్థిక భద్రత కల్పించడంలో కీలక పాత్ర పోషిస్తుందని తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం కంది సాగును ప్రోత్సహించే ఉద్దేశంతో పి ఆర్ జి. 176 రకం కంది విత్తనాలను సబ్సిడీపై తమ కార్యాలయంలో అందుబాటులో ఉంచినట్లు వివరించారు. ఎల్ నినో ప్రభావాన్ని దృష్టిలో ఉంచుకొని రైతులు శాస్త్రీయ సలహాలను పాటిస్తూ, వాతావరణ అనుకూల పంట సాగు ద్వారా స్థిరమైన ఆదాయాన్ని సాధించుకోవాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ విస్తరణ అధికారులు (ఏఈఓ లు) జి కళ్యాణి,జి సోమప్ప ,రైతులు గ్రామస్తులు,తదితరులు పాల్గొన్నారు.



# జాతీయ స్థాయిలో ప్రతిభ కనబరిచిన అర్జున్‌కు ఆత్మీయ సన్మానం

**మోత్కూరు, జులై 20 ( వార్త వేదిక సూర్య):** మోత్కూరు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 2023బిబి2024 విద్యా సంవత్సరంలో పదో తరగతి పూర్తిచేసిన పూర్వ విద్యార్థి బుంగపట్ల అర్జున్ జాతీయస్థాయిలో ప్రతిభ కనబరిచి ఢిల్లీ హిందుస్తాన్ కళాశాలలో ప్రవేశం పొందడం పట్ల ఆ పాఠశాల ఉపాధ్యాయ బృందం సోమవారం అర్జున్ ను శాలువాలతో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయులు అరవింద్ రాయుడు మాట్లాడుతూ అర్జున్ తన చిన్నతనం నుంచే ప్రతి తరగతిలో ప్రతిభ కనబరుస్తున్నారని,ఈ క్రమంలోనే జాతీయస్థాయిలో ప్రతిభ కనబరచడం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలకే గర్వకారణమన్నారు.

అర్జున్ ప్రతిభ ప్రస్తుతం చదువుతున్న విద్యార్థులందరికీ స్ఫూర్తి అని పేర్కొన్నారు. నిజ జీవితంలో అర్జున్ తన అనుకున్న లక్ష్యాలను చేరుకోవాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు ధర్మారపు వెంకటయ్య,తౌర్ర ఉప్పలయ్య,మర్రి జయశ్రీ,అంజయ్య, రాంప్రసాద్,రవికుమార్, వెంకటాచారి,స్వప్న, వెంకటేష్,విమల, కవిత తదితరులు పాల్గొన్నారు.



# చెరువుగట్టు భక్తులకు అన్నదానం



**మోత్కూరు, జులై 20 ( వార్త వేదిక సూర్య);**
ఆలేరు మాజీ శాసనసభ్యులు, బారాస రాష్ట్ర నాయకులు బూడిద బిక్షమయ్య గౌడ్ జన్మదినోత్సవాన్ని పురస్కరించుకొని సోమవారం మండలంలోని బుజిలాపురం గ్రామానికి చెందిన కోక బి.ఆర్. ఫౌండేషన్ చైర్మన్, బారాస జిల్లా నాయకులు కోక భిక్షం నల్లగొండ జిల్లా నార్కట్ పల్లి మండలం చెరువుగట్టు భక్తులకు అన్నదానం చేశారు. ఈ సందర్భంగా బిక్షం మాట్లాడుతూ బడుగు బలహీన వర్గాలకు ఏలాంటి సమస్యలు వచ్చిన ముందు వరుసలో బిక్షమయ్య గౌడ్ ఉంటారని పేర్కొన్నారు. ప్రతినిత్యం ప్రజల కోసం ఆలోచించే బిక్షమయ్య గౌడ్ ఇలాంటి పుట్టినరోజులు మరెన్నో జరుపుకోవాలని ఆకాంక్షించారు.







Printed, Published and Owned by **POLOJU SRINIVASA CHARY**, and **Printed at SURYA DIGITAL PRINTERS**, H.No. 1-32, Markondeya Nagar, Choutuppal Municipality, Yadadri-Bhuvanagiri District, Telangana State-508252., and Published at H.No. 1-32, Markondeya Nagar, Choutuppal Municipality, Yadadri-Bhuvanagiri District, Telangana State-508252. **Editor: POLOJU SRINIVASA CHARY. PRGI.NO:- TGTEL/25/A0305,** Cell:9985389183. **EmailId:vaarthavedhikasurya2025@gmail.com**